

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 30, జనవరి 2024 16 పేజీలు


జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

## ఈవీఎం ఓటింగ్ యంత్రాలపై... అవగాహన సదస్సు



మహబూబాబాద్, ప్రభాతవార్త

రాబోయే రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోమవారం ఈవీఎం ఓటింగ్ యంత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జిల్లా అధనపు కలెక్టర్‌లు డేవిడ్, లెనిన్‌వత్స వ్‌టోప్పోలతో కలసి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఐడిఓసి ల్యాబి హాలులో అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా

16లో...



- జూనియర్ కళాశాలలో కానరాని పరికరాలు, రసాయనాలు
- నాలుగేళ్లుగా నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

## ప్రయోగం.. ఓ పరీక్షే! 'ప్ర'యోగం లేదా..?

జిల్లాలో 86 జూనియర్ కళాశాలలో 13,768 విద్యార్థులు..

2లో..

వరంగల్, ప్రభాతవార్త :

విద్యార్థులకు నాణ్యమైన విద్య అంది స్తామని పాలకులు, అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థి తులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. జిల్లాలోని ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యా ర్థులు ప్రయోగం చేయ కుండానే పరీక్షలను ఎదు ర్కొనే పరిస్థితి నెలకొంది. ఇంటర్ విద్యలో కీలక మైన ప్రాక్టికల్స్‌కు నిధులు మంజూరు కాక పోవడంతో విద్యా ర్థులతో అధ్యా పకులు సాధన చేయించ లేదు. దీంతో విద్యా ర్థులు నేరుగా పరీక్షలోనే ప్రాక్టికల్స్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

### ప్రయోగాల పాత్ర కీలకం..

ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఇంటర్‌సైన్స్ గ్రూపు విద్యార్థులకు థియరీతో పాటు ప్రాక్టికల్స్ చాలా ముఖ్యం. చదువుకున్న పాఠాన్ని ప్రాక్టికల్స్‌గా నిరూపించాల్సి ఉంటుంది. అయితే జిల్లాలోని ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ తరగతులు సక్రమంగా జరగ లేదు. ప్రభుత్వ కళాశాలలకు కావల్సిన ప్రయోగ పరికరాలు, రసాయనాలు చాలా కాలేజీల్లో లేవు. కొనుగోలుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. దీంతో విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది.

### కరోనా నుంచి నిధులు బంద్

ఇంటర్ ఎంపీసీ, బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో ప్రయోగాలు చేయాల్సి ఉంటుంది. అయితే 2014కు ముందు సైన్స్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షల నిర్వహణ, ప్రాక్టికల్స్ తరగతుల కోసం ప్రత్యేక ఫీజును వసూలు చేసేవారు. ఇందుకు అవసరమైన సైన్స్ సామగ్రిని కొనేవారు. అయితే 2015లో ప్రభుత్వం ఉచిత విద్య అంది స్తామని ప్రకటించింది. దీంతో అన్ని రకాల...

2 పేజీలో



## దేవతలు వచ్చే సమయంలో... మూడంచెల భద్రత



- పూజారులకు ఎండోమెంట్ నుండి గదులు కేటాయించాలి
- పూజారులు, యూత్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలి
- పగిడిద్దరాజును లక్ష్మీపురం నుండి వచ్చే సమయంలో రోప్ పార్టీ పోలీసులను ఏర్పాటు చేయండి
- ఐటిడిఏ పీవో అంకిత్‌ను కోరిన పూజారులు, యూత్ సభ్యులు

2లో..

మేడారం, ప్రభాతవార్త :

మహాజాతర విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని ఐటిడిఏ పీవో అంకిత్ అన్నారు. ఐటిడిఏ క్యాంపు ఆఫీసు కార్యాలయంలో పూజారులు, యూత్ సభ్యులతో అవగాహన సదస్సును నిర్వహించారు. మొదటగా యూత్ సభ్యులు పూజార్లను వారిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిలకల గుట్ట నుండి సమ్మక్క, కన్నెపెల్లి నుండి

## మొబైల్ లైబ్రరీల ఏర్పాటుకు .... చర్యలు

9లో...

- జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ

జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ అధి కారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వార్షిక 2024-25బడ్జెట్‌కు సంబంధించిన అంశాలపై చర్చించారు.



## జోరుగా... బెల్ట్ షాపుల దందా

వివరాలు 2లో..

లైసెన్స్ షాపులు రెండు, బెల్టు షాపులు 500 బెల్టు షాపుల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలు మత్తులో పల్లెలు, అవినీతి మత్తులో అధికారులు

వెంకటాపూర్, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతుంది. మండలంలో రెండు లైసెన్స్ షాపులు ఉండగా, సుమారు 500 బెల్టు షాపులు నడుస్తున్నాయి. మద్యం వ్యాపారులు చేస్తున్న సిండికేట్ దందా మూడు

## వార్త వరుస కథనాల ఎఫెక్ట్..

ఓరుగల్లు టెక్స్‌టైల్స్ మెగా కుంబకోణంపై ఎమ్మెల్యే రేవూరి సీరియస్ నేడు సంబంధిత అధికారులతో రివ్యూ... రెవిన్యూ అధికారుల... లీడర్ల అవినీతిపై ఆరా విజిలెన్స్‌చే విచారణ దిశగాఅడుగులు అన్నదాతలకు ఇకనైనా న్యాయం జరిగేనా... పరిహారం అందేనా..?

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ, వరంగల్(నిఘాటీమ్):

ఓరుగల్లు కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ భూముల సేకరణలోనూ నష్టపరిహారం అందించడంలోనూ కంపెనీల నుండి కమీషన్ల పేరా నాటి ప్రభుత్వంలో బిఆర్ఎస్ లీడర్లు, రెవిన్యూ అధికారులు కుమ్మక్కై భారీ కుంబకోణానికి పాల్పడి కోట్లు దండుకున్నారన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో వార్త జాతీయ దినపత్రిక వరుస కథనాలు ప్రచురించిన విషయం విధీతమే. వార్త వరుస కథనాలకు స్పందించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, మెగా కుంబకోణంపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే నేడు పరకాల క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించ నున్నారు. కాగా గత ప్రభుత్వంలో ఓ ఉన్నతస్థాయి రెవిన్యూ అధికారి క్రింది స్థాయి రెవిన్యూ అధికారులచే బిఆర్ఎస్ నేతలతో కుమ్మక్కయి భారీ అవినీతి కుంబకోణానికి

# జోరుగా బెల్ట్ షాపుల దందా

**మొదటి పేజి తరువాయి**

పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతుంది. త్రాగునీటి కోసం కిలో మీటర్ల దూరం వెళ్లాల్సిన పల్లె ప్రజలకు తమ వీధిలోనే బెల్టు షాపుల ద్వారా మద్యం ఎనీ టైం అందుతుంది. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తుండటంతో ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. వీధిలో ఇంటి ప్రక్కనే బెల్టు షాపులో 24 గంటలు మద్యం అందుబాటులో ఉండటంతో ప్రజలు తాగుడుకు అలవాటు పడి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ప్రతి షాపు నుండి నెల నెల మామూళ్లు ముడుతుండటంతో ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు.

**ఎమార్పీ కంటే అధిక ధరలకు...**

**బ్రాండీ షాపుల నుండి బెల్టు షాపులకు...**

మండలంలోని వైన్ షాపుల నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు విక్రయించేందుకే ప్రియారిటీ ఇస్తున్నారు. కస్టమర్స్‌కు నేరుగా అమ్మితే ఎమ్మార్పీ ధరే వస్తుంది. అదే బెల్టు షాపులకు అమ్మితే ఎమ్మార్పీకి మించి అమ్ముొచ్చనే ఉద్దేశ్యంతో వైన్ షాను నిర్వాహకులు ఈ పనికి పూనుకుంటున్నారు. బ్రాండీ షాపుల్లో మామూలు మందు ఉంచి బెల్టు షాపులకు మంచి మందు సరఫరా చేస్తున్నారు. ఒక్కొక్క క్వార్టర్ సీసా పై రూ. 20 వరకు పెంచి బెల్టు షాపులకు సరఫరా చేస్తుండగా, బెల్టు షాపు నిర్వాహకులు మరో రూ. 20 లు పెంచి విక్రయిస్తున్నారు. బెల్టు షాపు కారణంగా వినియోగదారుడికి ఒక్కో క్వార్టర్ సీసా పై రూ. 40 లు అదనంగా భారం పెడుతుంది.

**అధికారుల అండతో బెల్టు షాపులు...**

మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులు అధికారుల అండదండలు దండిగా ఉన్నా యనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. గుడుంబా తయారీపై నిత్యం దాడులు నిర్వహించే ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపుల పై ప్రేమ చూపడంలో అంతర్యమేమిటో వారికి తెలియాలి. ఫిర్యాదు వస్తేనే పట్టించుకుంటామని, మేం ఎలాంటి తప్పుకు పాల్పడటం లేదని కవరింగ్ ఇస్తున్నారు. ఒక వేళ ఎక్సైజ్ అధికారులు కేసులు నమోదు చేసిన దానికి బాధ్యత బ్రాండి షాపు యజమానులే తీసుకోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. వైన్ షాపుల యజమానులు తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల ద్వారా మద్యం సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# భయం భయంగా శిథిలావస్థలో ఉన్న మెడికల్ వార్డు

**- ప్రమాదపు అంచున ఎంజీఎం ఆస్పత్రి భవనం**

**- పెచ్చులూడి పేషెంట్లపై, సిబ్బందిపై పడే ప్రమాదం**

**- నిర్లక్ష్యపు నీడలో అధికారులు**

*కలెక్టరేట్ (మట్టేవాడ), జనవరి 29 ప్రభాతవార్త :*



ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్దదిక్కుగా ఉన్నటువంటి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఓ బ్లాక్ లో ప్రమాదం పొంచి ఉంది. ఎన్నో ఏళ్లక్రితం కట్టినటువంటి ఈ ఆస్పత్రి శిథిలావస్థలో రోజురోజుకు పెచ్చులూడి కిందపడే ప్రమాదం చూపిస్తుంది. ఆ ఆస్పత్రిలోని మెడికల్ బ్లాక్ భవనం లోపల పై పెచ్చులు ఊడిపడుతున్నాయని అయినా ఆ భవనానికి ఎలాంటి మరమ్మతులు చేయకుండా గాలికి వేదిలేశారు.

**-మరమ్మతుకు నోచుకోవడంలేదు..:**

రోజుకు కొన్ని వందలమంది ఎంజీఎం ఆస్పత్రికి వస్తుంటారు పోతుంటారు అందులో మెడికల్ హాల్ కావడంతో ఎంతోమంది అడ్మిట్ కూడా కావడం జరుగుతుంది. అలాంటి భవనం శిథిలావస్థకు చేరి పెచ్చు లూడి కిందపడిపోయిన ఎలాంటి మరమ్మతు చేయడం లేదని అందులోకి వెళ్లేటటువంటి పేషెంట్లు గాని సిబ్బంది గానీ భయపడుతు పోవాల్సి వస్తుందని, తూతూ మంత్రంగా లోన లొటారం పైన పటారం అన్నచందంగా పైపై మెరుగులు దిద్ది లోపల మాత్రం ఎలాంటి మరమ్మతు చేయకుండా వదిలేయడం జరిగింది. ఇలా కొద్దికొద్దిగా ఊడిపడుతు అటు వెళ్లే పేషెంట్ల మీద పడే ప్రమాదం పొంచి ఉందని అక్కడ ఉన్నటువంటి పేషెంట్లు వాపోతున్నారు.

**-వెంటనే చర్యలు చేపట్టాలి..: (పేషెంట్ బంధువు నరేష్)**

వరంగల్ నగరంలో పేరుగాంచిన ఎంజీఎం ఆస్పత్రికి చాలామంది పేషెంట్లు వస్తుపోతూ ఉంటారు. ఇలాంటి ఆస్పత్రిలో శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే చర్యలు తీసుకుని మరమ్మతులు చేపట్టాలి. అదేవిధంగా ఆస్పత్రిలో పేషెంట్లకు సంబంధించినటువంటి స్ట్రక్చర్‌గానీ వీల్‌చైర్‌లు గానీ సరిగా లేవని, ఎక్కువ మోతాదులో స్ట్రక్చర్‌లో వీల్‌చైర్లు ఏర్పాటుచేయాలి.

# ప్రయోగం.. ఓ పరీక్షే!

**మొదటి పేజి తరువాయి**

ఫీజుల వసూలు నిలిపివేశారు. ఆ తర్వాత రెండేళ్ల వరకు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసింది. కరోనా అనంతరం ఈ నిధుల విడుదల చేయడం లేదు. దీంతో ప్రయోగాలకు అవసరమయ్యే ఉపకరణాలు, సామగ్రి, రసాయనాలు వంటి వాటికి నిధుల కొరత ఏర్పడింది. దీంతో అధ్యాపకులు సొంతంగా చొరవచూపి ప్రయోగ తరగతులు నిర్వహిస్తే తప్ప తరగతులు కొనసాగే పరిస్థితి లేదు.

**వచ్చేనెల 1 నుంచి పరీక్షలు**

ఇంటర్ ఎంపీసీ, బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం షెడ్యూలు విడుదల చేసింది. అయితే ఈ పరీక్షల నిర్వహణకు అవసరమయ్యే రసాయనాలు, సామగ్రి చాలా కళాశాలలకు సరఫరా కాలేదు. దీంతో పరీక్షల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది.

**జిల్లాలో 86 కళాశాలల్లో..**

జిల్లాలోని ఇంటర్మీడియట్ పరిధిలో 86 సైన్స్, ఒకేషనల్ కళాశాలలు ఉన్నాయి. ఇందు లో 13,768 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ (జనరల్ సైన్స్)లో 11,896 మంది విద్యను అభ్యసిస్తున్నారు. మిగితా 10,872 మంది ఒకేషనల్ విద్యను చదువు తున్నారు. ఫిబ్రవరి 1 నుంచి జరిగే ప్రాక్టికల్ పరీక్షల నేపథ్యంలో సంబంధిత పరికరాలు, రసాయనాలు అందుబాటులోకి తేవాలని విద్యార్థులు కోరుతున్నారు.

**అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం : గోపాల్, ఇంటర్ విద్యాశాఖ అధికారి, వరంగల్**


ఫిబ్రవరి 1 నుంచి జరిగే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు ఎన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. పరీక్షల నాటికి అవసరమయ్యే పరికరాలు, రసాయనాలు అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటర్‌బోర్డు ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. కళాశాలల వారీగా అవసమున్న వాటిని ప్రాక్టికల్ పరీక్షలకు ముందు సమకూర్చే ప్రయత్నం చేస్తున్నాం.

# వార్త వరుస కథనాల ఎఫెక్ట్

**మొదటి పేజి తరువాయి**




తెరలేపినట్లు తెలుస్తోంది. రైతుల నుండి సేకరించిన 1300 ఎకరాల భూమిలో సుమారు వంద నుండి 150 ఎకరాల అసైన్డ్ భూములకు బోగస్ బినామీ పేర్లపై పట్టాలు ఇప్పించడమే కాకుండా వీఆర్‌ఏల పేరా కూడా పట్టాపాస్ పుస్తకాలు చేయించి అర్హులైన అన్నదాతలకు చేరాల్సిన పంట నష్టపరిహారాన్ని 50 శాతానికి పైగా కాజేశారని అప్పట్లో ఓరుగల్లు జిల్లా వ్యాప్తంగా వదంతులు వినపడిన అధికార పార్టీ వారి చేతుల్లో ఉండటం, లీడర్లు, అధి.కారులు ఆడిందే ఆటే పాడించే పాట చందంలా ఇష్టారాజ్యంగా వ్యవహరించారని పలుమార్లు సంగెం గీసుగొండ మండలాలకు చెందిన అన్న దాతలు పత్రికా ముఖంగా సైతం బహిరంగాగానే తమ గోడును వెల్లబోసుకున్నారు. కాగా ప్రభుత్వం తమదే అని తమరిని ఎవరు ఏం చేయ లేరని నాటి అధికార పార్టీ మండల లీడర్లు, ఎమ్మెల్యే అండదండలతో అన్న దాతల పరిహారాన్ని పలహారంగా పంచుకు తిన్నారన్న అభియోగాలు ఉన్నాయి. కాగా గత రెండు పర్యాయాలు అధికారంలో వారే ఉండటం వలన అవినీతి కుంబకోణంపై ఎవరు నోరు మెదపలేదన్న ఆరోపణలు ఉన్నాయి. కాగా ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా సీఎం రేవంత్‌రెడ్డి





పారదర్శకమైన ప్రజాపాలనను అందిస్తున్న నేపథ్యంలో అధికారం చేపట్టిన నాటి నుండే అవినీతి జరిగిన శాఖలపై దృష్టిసారించి మంత్రులు, ఎమ్మెల్యేలు రివ్యూ చేయాలని ఆదేశించారు. కాగా నిజాయితీ నర్సంపేట అభివృద్ధి పదాతగా జిల్లాలో రాష్ట్రంలో వివాద రహి తుడిగా మంచి పేరు ఉన్న రేవూరి ప్రకాష్‌రెడ్డి పరకాల ఎమ్మెల్యేగా గెలువడం వెనువెంటనే పలు శాఖలపై ఫోకస్ పెట్టి నియోజకవర్గ అధికారులతో రవిన్యూలు నిర్వహిస్తున్నారు. పరకాల నియోజకవర్గాన్ని అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు ఇస్తూనే అవినీతి అధికారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్న నేపథ్యంలో నేడు ఓరుగల్లు మెగా కాకతీయ టెక్స్‌టైల్ పరిశ్రమలో జరిగిన కుంబకోణంపై చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా గత ప్రభుత్వంలో నాడు రెవిన్యూ అధికారులుగా ఉన్నా వారి గుండెల్లో రైల్లు పరుగెడుతున్నాయి. లీడర్లు చెప్పిందే వేదం అన్నట్లుగా తప్పులు చేస్తూ అవినీతికి పాల్పడిన అధికారులను గుర్తించి విజిలెన్స్ అధికారులచే విచారణ జరిపించాలని టెక్స్‌టైల్స్‌లో ఉన్న టక్కరి దొంగలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఓరుగల్లు జిల్లా సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని కుంటపల్లి, కాట్రపల్లి, చింతలపల్లి, న్యూశాయంపేట, కృష్ణనగర్, సంగెం గ్రామాల రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరు తున్నారు.



మరి ఎమ్మెల్యే రేవూరి చొరవ చూపి తమకు పూర్తి నష్టపరిహారం అందేవిధంగా కృషి చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

# దేవతలు వచ్చే సమయంలో మూడంచెల భద్రత

**మొదటి పేజి తరువాయి**

సారలమ్మ వచ్చే సమయంలో మూడంచెల భద్రత కేటాయించాలని పూజార్ల సంఘం, అటు యూత్ సభ్యులు విన్నవించారు. అంతేకాకుండా కోటికి పైగా వచ్చిన భక్తులతో జాతర ప్రాంతం అంతా ఊపిరి మెసల్ని విధంగా గాలి ఆడకుండా ఉంటుంది. దేవతలు వస్తున్నారంటే సమ్మక్క సారలమ్మ తల్లులను హైమస్ లైట్ల వెలుతూరులో చూడాలని భక్తులందరూ తమ స్థావరాలను విడిచి చిలకలగుట్టవైపు, కన్నెపెల్లివైపు రోడ్డు దగ్గరకు వస్తారు. ఈ సమయంలో పోలీసులతో కూడిన బందోబస్తు వలయం, మూడెంచల భద్రత కావాలని, లేకపోతే దేవతల ఆగమనంకు ఆటంకం అవుతుందని అన్నారు. అదేవిధంగా గోవిందరాజులు, పగిడిద్దరాజులు, పూజార్లకు ఎండోమెంట్ నుండి గదులు కేటాయించాలని పూజార్లంతా పీవోను కోరారు. ఎండోమెంట్ ఈవో ద్వారా ఎవరికి వాళ్ళే గదులు కేటాయించడం మూలంగా విశ్రాంతి తీసుకునే విధంగా ఉంటుందన్నారు. కొండాయి నుండి గోవిందరాజులును, పూనుకొండ్ల నుండి పగిడిద్దరాజును తీసుకువచ్చిన అనంతరం రోజంతా పూజారులు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. పగిడిద్దరాజును లక్ష్మీపురం నుండి మేడారం తరలించే సమయంలో 25 కిలోమీటర్ల దూరం ఉంటున్నందున లక్ష్మీపురం నుండి మేడారం వరకు పస్ర మీదుగా నార్లాపురం, చింతల క్రాస్ నుండి పడిగాపురం ఆలయానికి చేరుకుని ఆలయంలో మొక్కులు అప్పగించి ఆ తరువాత సాయంత్రం 7 గంటలకు గద్దెలపైకి చేరుతారని తెలిపారు. భక్తుల రద్దీ బాగా ఉన్నందున రోప్ పార్టీ పోలీసులు వెంబడి ఉన్నట్లయితేనే పూజార్లకు దేవతకు ఆటంకం ఏర్పడకుండా భద్రత కల్పిస్తారని అన్నారు. అనంతరం సారలమ్మ దేవతను సమ్మక్క దేవతను గమ్యస్థానాల నుండి గద్దెలకు వచ్చే సమయంలో డీఎస్పీ స్థాయి అనుభవం గల పోలీసు అధికారిని ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, పూజారులు మునేందర్, కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన సురేందర్, సిద్దబోయిన వసంతరావు, కాక వెంకటేశ్వర్లు, సిద్దబోయిన జనార్ధన్, బయ్యక్కపేట పూజారులు చందా గోపాల్‌రావు, సిద్దబోయిన బుజంగరావు, పగిడిద్దరాజు పూజారులు, గోవర్ధన్, బాబురావు, బయ్యక్కపేట, సమ్మక్క పూజారులు చందా రాజు, చందా రఘుపతిరావు, మేడారం యూత్ సభ్యులు వెంకటేశ్వర్లు, సిద్దబోయిన అనిల్ పాల్గొన్నారు.



# కలుషిత నీరు సేవించకండి అనారోగ్యం పాలు కాకండి

-ఎస్ఎస్ఆర్ వైద్యశాల వైద్యులు

నల్లబెల్లి, జనవరి 29, ప్రభాతవార్త

నిత్యం కలుషిత నీరు సేవించి అనారోగ్యం పాలు కాకుండా ప్రతి వ్యక్తి కాచి చల్లార్చిన నీటిని వడబోసి సేవించాలని అపోలో రిచ్ ఎస్ఎస్ఆర్ వైద్యశాల వరంగల్ వైద్యులు ఏ.నరేందర్ అబ్దుల్ కవి పేర్కొన్నారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఎస్ఎస్ఆర్ వైద్యశాల వరంగల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం ప్రారంభించారు. సుమారు మండల కేంద్రానికి చెందిన 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తిగత శుభ్రత పాటించడంతో పాటు ఎప్పటికప్పుడు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని వారు సూచించారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం పెద్ద వైద్యం కోసమైతే ఆరోగ్యశ్రీని సద్వినియోగపరుచుకొని తక్షణమే వైద్యం చేయించుకొని ఆరోగ్యవంతులుగా కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగలి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్,



ఎస్ఎస్ఆర్ సిబ్బంది కోటేష్, మహేష్, అఖిల, వైష్ణవి, సౌమ్య, శైలజ, రైతు సమ్మయ సమితి గ్రామ కమిటీ సభ్యుడు పోతునూరి సుభాష్, కోల లింగయ్య, అజ్జల్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో లేని కౌన్సిలర్లపై పార్టీ చర్యలు తప్పవు



నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త

పార్టీ ఆదేశాలను బేఖాతరు చేసి అందుబాటులో లేకుండా పోయిన ముగ్గురు కౌన్సిలర్లపై పార్టీపరమైన చర్యలు ఉంటాయని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మాణంపై సోమవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. 18మంది టిఆర్ఎస్ కౌన్సిలర్లలో 15మంది కౌన్సిలర్లు హాజరయ్యారని మిగతా ముగ్గురైన చైర్మన్ గుంటి రజినికిషన్, కౌన్సిలర్లు ఎండి పాషా, దార్ల రమాదేవిలు గత కొద్ది రోజులుగా పార్టీకి అందుబాటులో లేరని క్యాంపులు నిర్వహించడానికి బిఆర్ఎస్ పార్టీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. హాజరైన సభ్యులకు పార్టీపరంగా విప్‌జారీ చేశామని ఈ విప్ తీసుకోవడానికి అందుబాటులో ముగ్గురు సభ్యులపై పార్టీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## టీజేఎంయూ ను కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్‌గా ప్రకటించండి

-టీజేఎంయూ నర్సంపేట డిపో సెక్రటరి గొలనకొండ వేణు



నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త

ఆర్టీసి తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్(టీజేఎంయు)ను కాంగ్రెస్ పార్టీకి అనుబంధ యూనియన్‌గా ప్రకటించాలని టీజేఎంయూ నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు సీఎం రేవంత్‌రెడ్డికి సోమవారం మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. 92 సంవత్సరాల ఆర్టీసి చరిత్రలో టిఎస్ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలనే ఏకైక డిమాండ్‌తో టీజేఎంయూ యూనియన్ నిర్మాణం అయి 97 డిపోలలో కార్మిక చైతన్య యాత్ర చేసి, సమ్మె చేస్తూ.. పోరాడుతున్న సమయంలో బీరాస మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్... ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం అసాధ్యం, భూగోళం ఉన్నంతవరకు అది జరగని పని అని చెప్పిన కేసిఆర్ 2023 ఎన్నికల సమయంలో ఆర్టీసి ఉద్యోగుల కోరికను గుర్తించి టిఎస్ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నామని ప్రకటించి అసెంబ్లీలో బిల్లు పాస్‌కావడం టీజేఎంయూ యూనియన్ సాధించిన ఘనత, చరిత్ర అన్నారు.

## గుండెపోటుతో బిఆర్ఎస్ నాయకుడు జగన్ నాయక్ మృతి


-పార్థీవ దేహానికి నివాళులర్పించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మహాముత్తారం, జనవరి 29, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బానోత్ జగన్ నాయక్ సోమవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున గుండెపోటు రావడంతో ఆర్ఎంపి వద్దకు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. జగన్ నాయక్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. జగన్ నాయక్ పార్థీవదేహాన్ని పెద్దపల్లి జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు నివాళులర్పించారు. మృతుడు జగన్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ వృద్ధురాలు ఆత్మహత్య



రేగొండ, జనవరి 29, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని రేపాక గ్రామానికి చెందిన ఇల్ల కొమరమ్మ(65) కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుంది. ఈక్రమంలో సోమవారం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుమారుడు భిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.రవికుమార్ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు.

## కడుపునొప్పి భరించలేక విద్యార్థిని ఆత్మహత్య

కాటారం, జనవరి 29, ప్రభాతవార్త

కడుపునొప్పి భరించలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాటారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన జిల్లెల్ల నందిని(17) అనే ఇంటర్మీడియట్ విద్యార్థిని కడుపునొప్పి భరించలేక ఈనెల 24న పాయిజన్ తీసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ ఆసుపత్రిలో ఆదివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు సోమవారం పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ దావఖానను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, పారితోషికం మందులు పంపిణీ చేస్తారన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్‌కుమార్, పృథ్వీరాజ్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబిత, ఏఎన్ఎం సునిత, రోజ, సరస్వతి, కోమల, పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

- రూ.2లక్షల చొప్పున పార్టీ ఇన్సూరెన్స్ చెక్కుల అందించిన మాజీ ఎమ్మెల్యే



నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అందించారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ ముందుచూపుతో కార్యకర్తల కుటుంబాలలో ఏదైనా జరగరానిది జరిగితే వారి కుటుంబ సంక్షేమంపై ప్రభావం పడొద్దని, పార్టీలో సాధారణ సభ్యత్వం అయినా, క్రియాశీల సభ్యత్వమైనా సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాని కల్పించడం జరిగిందన్నారు. పార్టీ పరంగా కార్యకర్తల సంక్షేమం విషయంలో సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.2లక్షలు ఇన్సూరెన్స్ చెల్లించడంలో బిఆర్ఎస్ పార్టీ భారతదేశంలో ముందు వరుసలు ఉందన్నారు. చెన్నారాముపేట మండలం బోడమాణిక్యతండాకి చెందిన బోడ సురేష్, నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన కుతాడి ఎల్లమ్మల కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ.4లక్షలు ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున చెక్కులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాలోతు కవిత, మండల పార్టీ అధ్యక్షులు జడ్పీకోఆప్షన్ సభ్యులు, జడ్పిటిసి, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించాలి



నల్లబెల్లి, జనవరి 29, ప్రభాతవార్త

విద్యార్థులు మూఢనమ్మకాలని విడనాడి సైన్స్‌పై పట్టు సాధించాలని నల్లబెల్లి ఎస్ఐ వైనాల నగేష్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వ శిక్ష అభియాన్ జన విజ్ఞాన వేదిక 2023 సంయుక్తంగా నిర్వహించిన చెకుముఖి సైన్స్ సంబరాల కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ నగేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మూఢనమ్మకాలను పారద్రోలి సైన్స్‌పై పట్టుసాధిస్తే అనేక పరిశోధనతో పాటు అంతరిక్ష ప్రయాణాన్ని సునాయసంగా చెయవచ్చని ఆయన సూచించారు. చెకుముఖి అంటే రాయి అని ఆ రాయితో సైన్స్ పద్ధతి ద్వారా అగ్గిని పుట్టించవచ్చని అందుకోసమే ఈ కార్యక్రమమని చెకుముకి కార్యక్రమంగా పేర్కొన్నారని ఆయన తెలిపారు. అనంతరం సైన్స్‌పై అవగాహనకు సంబంధించిన కార్యక్రమాలలో ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ తమ ప్రతిభను కనపరచడంతో ఇందులో విజేతలైన విద్యార్థులకు జిల్లా స్థాయికి ఎంపిక చేయడంతో పాటు మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల శాశ్వతదాత గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, జన విజ్ఞానవేదిక పర్యావరణ జిల్లా కన్వీనర్ ఎండి రాయబోస్ చెకుముకి మండల కన్వీనర్ ఆర్.సంతోష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-భీబా పాలసీ చెక్కును అందజేసిన ఐపిపిబి ఛీఫ్ భాస్కర్ నాయక్**

**కాళేశ్వరం, జనవరి 29, ప్రభాతవార్త**

భాతర ప్రభుత్వ తపాలా శాఖ ద్వారా సరికొత్త భీమా పథకాలు అమలు చేస్తున్నట్లు, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి డివిజన్ తపాలా శాఖ సూపరిండెంట్ ప్రభాకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోస్టాఫీస్ ఆవరణలో సూపరిండెంట్ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తపాలా శాఖలో ప్రమాదా భీమా పాలసీ తీసుకుని గత ఏడాది బైక్ ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన మద్దులపల్లి గ్రామానికి చెందిన బాల్నె బాపురెడ్డి భార్య మల్లికకు రూ.10లక్షల ప్రమాద భీమా పాలసీ చెక్కును హైదరాబాద్‌కు చెందిన ఐపిపిబి చీఫ్ మేనేజర్ భాస్కర్ నాయక్‌తో కలిసి పోస్టల్ సూపరిండెంట్ ప్రభాకర్ అందజేశారు. అనంతరం భాస్కర్ నాయక్, ప్రభాకర్‌లు మాట్లాడుతూ..తపాలా శాఖ ద్వారా సేవలందిస్తున్న అనేక భీమా పథకాలపై అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ అందిస్తున్న భీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సంబంధిత పోస్ట్‌మాస్టర్లు కృషి చేయాలని వారికి సూచించారు. అలాగే బజాజ్, టాటా కంపెనీలు ఈఏడాది పది లక్షలకు సంబంధించి ఒక కోటి రూపాయల ప్రమాధ భీమా చెక్కులు అందించినట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ తపాలా శాఖ భీమా పాలసీ ద్వారా అందిస్తున్న అనేక పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

**-సర్పంచ్‌లకు సన్మానం..**

కన్నెపల్లి సర్పంచ్ శోభ, పల్గుల సర్పంచ్ మానెం లస్మయ్య, మద్దులపల్లి సర్పంచ్ పద్మ, పాత్రికేయులు కామిడి భాస్కర్ రెడ్డిలను తపాలా శాఖవారు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ అసిస్టెంట్ సూపరిండెంట్ అనిల్, పెద్దపల్లి బ్రాంచ్ సీనీయర్ మేనేజర్ శ్రీనివాస్, ఐపీఓ అజారుద్దీన్, కాళేశ్వరం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కామిడి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**-వీరాపూర్ గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం**



**కాటారం, జనవరి 29, ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. సోమవారం కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామంలో ఇటీవల నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని వీరాపూర్ సర్పంచ్ వేమునూరి రమేష్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎంపిపి సమ్మయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిపి సమ్మయ్య మాట్లాడారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పెంపుదలతో పాటు అనేక కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా నెరవేర్చుడం జరుగుతుందని అన్నారు. ప్రతిపక్షాలకు ఒపికలేక తీవ్ర విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పిన కానీ ఇంకా కూడా అహంకారం పోలేదని అన్నారు. ఇదే తీరుగా లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతు అయ్యేవిధంగా ప్రజలు తీర్పునివ్వడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మహేష్ రవీందర్ రావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, సిడిపిఓ ఆర్.రాధిక, అంగర్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ, వీణ, అంగన్‌వాడీ టీచర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలలో ఎక్కువ మొత్తంలో మొక్కలు మొలకెత్తేలా చూడాలి

**-కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

**-గ్రామాల్లో నర్సరీలను సందర్శించిన అధికారులు**

**కాటారం, జనవరి 29, ప్రభాతవార్త**



నర్సరీలలో ఎక్కు మొత్తంలో మొక్కలు మొలకెత్తేలా చూడాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం కాటారం మండలంలోని మేడిపల్లి, మద్దులపల్లి, ధన్వాడ, ఒడిపిలవంచ, వీరాపూర్ గ్రామ పంచాయతీలలో గల నర్సరీలను సందర్శించి పలు సూచనలు చేశారు. సంవత్సరానికి గాను అన్ని గ్రామ పంచాయతీలలో నర్సరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటిలో పాలిథిన్ బ్యాగులను మట్టి, ఎరువుతో నింపడం, వాచర్‌ల సహాయంతో రోజుకు రెండుసార్లు నీటిని పట్టించాలని, విత్తనాలు తెప్పించి నాటించాలని అలాగే షెడ్‌నెట్‌లను కూడా ఏర్పాటు చేసుకొని మొక్కలు ఎక్కువ మొత్తం మొలకెత్తేలా, వాటి పెరుగుదల ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, ఒడిపిలవంచ సర్పంచ్ కోడి రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది

**-మహముత్తారం యంపిఓ శ్రీనివాస్ రావు**

**-యంపిఓ శ్రీనివాస్ రావుకు ఘన సన్మానం**



**మహముత్తారం, జనవరి 29, ప్రభాతవార్త**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలె జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ ఉద్యోగులకు అవార్డు ప్రధాన కార్యక్రమంలో మహముత్తారం మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాస్ రావు, ఏపిఓ, ఈ పంచాయతీ కంప్యూరట్ ఆపరేటర్ శేఖర్‌లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కరకమలాలచే అవార్డు పొందిన సందర్భంగా వారికి మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులు హాజరై మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు అందరూ కష్టపడి పని చేయడం వల్లనే అవార్డు రావడం జరిగిందని, ఇకమీదట కూడా అందరూ కష్టపడి పని చేయాలని అన్నారు. మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ..అవార్డు రావడంతో బాధ్యత మరింత పెరిగిందని, ఇక మీదట కూడా అందరూ ఇలాగే సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పిఏఓ మోరె కుమార స్వామి, మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఫైండ్ల మల్లయ్య వర్ధంతి వేడుకలు

**రేగొండ, జనవరి 29, ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ సీనీయర్ నాయకులు కామ్రేడ్ ఫైండ్ల మల్లయ్య వర్ధంతి వేడుకలను గ్రామ కార్యదర్శి పప్పుల సారయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలం చిన్న కోడెపాక గ్రామంలో కామ్రేడ్ ఫైండ్ల మల్లయ్య రెండో వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిధిగా సిపిఐ సీనీయర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి, గుంటి చంద్రమౌళి పాల్గొని కామ్రేడ్ ఫైళ్ల మల్లయ్య స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఫైళ్ల శాంతి కుమార్, రేగొండ మండల సిపిఐ కార్యదర్శి పెంట రవి, మార్క రామయ్య, గుర్రాల రవీందర్, చక్రపు ఆగయ్య, గుండు సమ్మయ్య, మాడ సాంభయ్య, నగిరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ములుగుపల్లి విద్యార్థుల ప్రతిభ



**మహముత్తారం, జనవరి 29, ప్రభాతవార్త**

ఎల్టా ఆధ్వర్యంలో దొబ్బలపాడు మోడల్ పాఠశాలలో జరిగిన స్పెల్ విజార్డ్ మండల స్థాయిలో జరిగిన పోటీలలో ములుగుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని టి.రిషీత ప్రథమ స్థానంలో గెలుపొందినట్లు, 'మహిళా సాధికారత' అంశంలో నిర్వహించిన ఆంగ్లనాటక పోటీలలో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థినీలు సౌజన్య, రిషిత, అన్విత, అనురాధ, శివ గ్రీష్మలు గెలుపొంది, జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని ఎల్టా మహముత్తారం మండల కన్వీనర్ డి.బాలరాజు తెలిపారు. ఈసందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అభినందిస్తూ జిల్లా స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఆంగ్ల ఉపాధ్యాయులు డి.బాలరాజు అభినందించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, బాలరాజు, సంతోష్, సదానందం, రమేష్, పున్నం, వెంకటేష్, దేవేందర్, సిఆర్‌పి బాబులు అభినందించిన వారిలో ఉన్నారు.

## నిర్బంధ తనిఖీలతోనే నేరాలను నిరోధించవచ్చు..

**-మహముత్తారం ఎస్సై సుధాకర్ దాసరి**

**-కొర్లకుంటలో కార్డెన్ సర్చ్**

**మహముత్తారం, జనవరి 29, ప్రభాతవార్త**

నిర్బంధ తనిఖీలతోనే నేరాలను నిరోధించవచ్చని మహముత్తారం (అడవిముత్తారం) ఎస్సై సుధాకర్ దాసరి అన్నారు. సోమవారం మండలంలోని కొర్లకుంట గ్రామంలో ఎస్సై సుధాకర్ దాసరి, సిఆర్‌పిఎఫ్ జవానులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో నెంబర్ ప్లేట్‌లేని వాహనాలను, డాక్యుమెంట్లు లేని వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించారు. చలాన్‌లు ఫెండింగ్‌లో ఉన్న వాహనాలను చలాన్‌లు కట్టినాక రిలీజ్ చేశారు. ప్రజలు ఎవరూ కూడా గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకూడదని, వాటివల్ల కుటుంబాలను ఆగం చేసుకోకూడదని హెచ్చరించారు. అలాగే గుడుంబా, గంజాయి, గుట్కా, గేమింగ్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.



# కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ ప్రవేశపెట్టలేదు

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టిన దాఖలాలు లేవని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హన్మకొండ హంటర్‌రోడ్డులో గల సీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వర్ధన్నపేట నియోజవర్గ విస్తృత స్థాయి సమావేశం బిఆర్ఎస్ వరంగల్, జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేషన అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు ఎర్రబెల్లి, సింగిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినా ఓడినా పార్టీని కాపాడుకోవడం ముఖ్యమన్నారు. గతంలో ఎస్ఆర్ఎస్‌పి కాలువ ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గంలో సాగు నీరు అందలేదు. కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి సాగునీరు అందించారు. దేశంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు, రైతుబీమా, 24గంటలు ఇచ్చిన ఏకైక రాష్ట్రమన్నారు. కేసిఆర్ వచ్చాకే తెలంగాణ అన్ని విధాల అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేక వచ్చిందని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఎందుకు వేశామని బాదపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు అమలు చేసే దమ్ము ఉందా... కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే అంతర్గత పోరు మొదలైంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపి సీటు బిఆర్ఎస్‌దే. బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఉద్యమకారులైన కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. జిల్లా కమిటీలు పటిష్టం చేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి పసునూరి దయాకర్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వి చిల్లర మాటలు వెన్నకి తీసుకోవాలి

**-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చుకొని సాధించుకున్నామని బీఆర్ఎస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌పై అనుచిత వ్యాక్యాలు చెయ్యడం సరికాదని, కాంగ్రెస్ నాయకులు హుందాతనాన్ని కోల్పోతు న్నారని అన్నారు. ప్రజల తీర్పును మేము కట్టుబడి ఉన్నామని, కానీ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌పై ఎల్కతుర్తి కాంగ్రెస్ నాయకులు చిల్లరల మాటలు మాట్లాడడం సరికాదని, అలాంటివి మానుకోవాలని ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏండ్లు చరిత్ర ఉన్నప్పటికీ ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. రాబోయే ఎంపీ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు శేషగిరి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, ఎంపీటీసీ చెవుల కొమురయ్య, గోపాల్ పూర్ ఎంపీటీసీ యశోద రాజేశ్వరరావు, వినయ్ గౌడ్, అల్లకొండ రాజు, తక్కల్లపల్లి రావు, బత్తిని సారయ్య గౌడ్, అంబాల రాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**-అభియోగాలు చేయడం కరెక్టు కాదు శ్వేత పత్రానికి రెడీ**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుఉ ఇంద్రసేనా రెడ్డి**



ఉన్నది ఉన్నట్టు అంటే ఉలిక్కి పడడం ఎందుకు 9 ఏండ్లలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి చేయడంలో శూన్యం అని అన్నారు. అభివృద్ధి కోసం మాట్లాడడం తప్ప, మండలం ఎక్కడ అభివృద్ధి అయిందో బీఆర్ఎస్ నాయకులు చెప్పాలని, భావుపేట్ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రానికి అప్పుల కుప్పగా మార్చిందని, మండలంలో అభివృద్ధి శూన్యమని, దళితులకు మూడు ఎకరాల భూమి, దళితబందు, బీసీ బంధు, డబుల్ బెడ్ రూంలు, ఉద్యోగ భృతి, ఫింఛన్, మొదలగునవి బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన వాగ్దానాలు చేసి 9 ఏండ్లు పాలించినప్పటికీ కాంగ్రెస్ పార్టీపై ఓర్వలేక బురదజల్లే ప్రయత్నం చేయొద్దని, పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, అభివృద్ధిలో శ్వేత పత్రానికి రెడీ,, ఈమరు రెడీనా అని ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి అన్నారు.

## తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలి



ప్రభాతవార్త- బాలసముద్రం:

తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం ఫిబ్రవరి 4వ తేదిన హైదరాబాద్‌లోని హిమగిరి, గార్డెన్స్ ఎల్‌బినగర్, హైదరాబాద్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు అశ్వద్ధామరెడ్డి ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సమావేశానికి ప్రొఫేసర్లు కోదండరామ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటిని ఎన్నుకొని కార్మికులపై పెరిగిన పనిభారాలు, పని ఒత్తిడికి పరిష్కార మార్గాలు, యూనియన్ల పునరుద్ధరణ, కార్మికులకు రావలసిన 2017, 2021 పిఆర్‌సి, ప్రభుత్వం నుండి ఆర్టీసికి రావలసిన సిపిఎస్ డబ్బులు పీఎఫ్ డబ్బులు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం కార్మికులకు రావాల్సిన ఆర్థిక బకాయిలపై చర్చ, ఇటు ప్రభుత్వానికి ఇటు యాజమాన్యానికి అనుసందనానంగా సమస్యల పరిష్కార మార్గలు అన్వేషించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అశ్వద్ధామరెడ్డి తెలియజేశారు. ఆర్టీసి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పక్క ఇల్లు మంజూరు చేసి ఇంటి నెంబర్లు, కరెంటు ఇవ్వాలి

**-జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసిల్దార్ బద్రు నాయక్‌ను కలిసి వినతిపత్రం అందించి ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. వేసుకున్న ఇళ్లకు ఇంటి ఏర్పాటు చేసుకున్న వారికి పక్కా ఇల్లు కట్టించి పట్టాలు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసము చేసిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం రూ.5లక్షలతో పాటు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తూ పక్క ఇళ్ళతో పాటు కరెంటు సాంక్షన్ చేపించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాములుతో పాటు జిల్లా కమిటీ సభ్యులు లోకిని స్వరూప, అంబాల స్వరూప, మండల కార్యదర్శి అరుణ, మమత, యాదగిరి శ్రీనివాస్, షణ్ముఖ, మొదలగు వ్యవసాయ సంఘం కార్మికులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.




## గోకుల్‌నగర్ జంక్షన్‌ట్రాఫిక్ సిగ్నిల్స్‌ని పునరుద్ధరించాలి: స్థానికులు

ప్రభాతవార్త-సుబేదారి:




హనుమకొండ సుబేదారిలోని గోకుల్‌నగర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కిలో మీటర్ మేరా వాహనాలు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకోవడం వల్ల ఉదయం పూల పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు స్థానికులు వెల్లడిస్తున్నారు. వెంటనే జిహెచ్‌ఎంసి, పోలీస్‌శాఖ సంయుక్తంగా గోకుల్ నగర్ జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్‌ని పునరుద్ధరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కి పత్రికాముఖంగా తెలియజేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం



ప్రభాతవార్త- బాలసముద్రం:

టిఎస్ఆర్‌టిసి వరంగల్-01 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226047 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. వివిధ రూట్‌లల్లో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సూచనలను, సలహాలను, సమస్యలను తెలియజేయాలని వారు కోరారు.

## సిఐటియు జాతీయ బహిరంగ సభకు సిద్ధం కావాలి ఏర్పాటు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:




ఈనెల 31న జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుల్లా అశోక్ పిలుపునిచ్చారు. సిఐటియు మండల కన్వీనర్ వీణవంక రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో మాట్లాడుతూ.. జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు ఫిబ్రవరి 1 నుండి మూడో తారీకు వరకు కాజీపేట్ ఫాతిమా నగర్ బాల వికాస కేంద్రంలో జరగబోయే జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాల నిర్వహిస్తారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి పుల్ల అశోక్‌తోపాటు మండల కన్వీనర్ వీణవంక రమేష్ చారి, కార్మికులు మల్లయ్య కుమార్, రమేష్, ఐలయ్య, రవి బోస్, ఎల్ల స్వామి, రాజేందర్, శ్రీను, పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగల ముఠాను తలపించిన ఎక్సైజ్ అధికారుల దాడులు

-గుడుంబా తనిఖీ కోసం వెళ్ళి ఇమ్మడిగూడెంలో భీభత్సవం

-బీరువా తాళం పగులకొట్టి బంగారం, డబ్బులు ఎత్తుకెళ్ళిన సంఘటన

-మహిళలు అని కూడా చూడకుండా దుర్భాషలాడిన వైనం

-స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు



**మేడారం, ప్రభాతవార్త :**

దొంగల ముఠాను తలపించిన విధంగా ఎక్సైజ్ అధికారుల దాడులు ఉంటున్నాయనే విమర్శలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం విధులు నిర్వహించి ప్రజల ఆరోగ్యానికి హాని కల్పించే అమ్మకాలు గుడుంబా అధిక ధరలకు మద్యం, వాటిని నిరోధించాల్సి ఉంది. కానీ ఎక్సైజ్ అధికారులే పోలీసులం కదా అని, కన్ను మిన్ను కనకుండా ప్రవర్తించడం సిగ్గుచేటుగా మారిందనే అపవాదును మూటగట్టుకుంటున్నారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం ఇమ్మడిగూడెంలో ములుగుకు చెందిన ఎక్సైజ్ అదికారులం అని రెండు ఇండ్లలో చొరబడ్డారు. ఇంట్లోకి వెళ్ళి బీరువా తాళం తీసి, బట్టలను వెదజల్లి భీభత్సవం చేస్తుండగా ఇంట్లోని మహిళలు వచ్చి అరుస్తూ కేకలు వేశామని తెలిపారు. బీరువాలోని బంగారం నగలు, నాలుగు రోజుల కిందట బ్యాంకు నుండి విడిపించి తెచ్చామని, ధాన్యం అమ్మిన డబ్బులు బీరువాలో పెట్టగా ఎత్తుకెళ్ళారని రోధించసాగారు. రెండు కుటుంబాల మహిళలతో పాటుగా మగవాళ్ల వచ్చేసరికి వెళ్ళిపోయారని విలేకర్లతో చెప్పుకుని లభోదిభోమని ఏడ్చారు. సోమవారం మధ్యాహ్నాం ఈ సంఘటన చోటుచేసుకుంది. సాయంత్రం స్థానిక పోలీసు స్టేషన్‌కు వెళ్ళి జరిగిన సంఘటనపై తెలిపి ఫిర్యాదు చేశారు. ములుగు ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులమని భీభత్సం చేసి మహిళలు అని చూడకుండా దుర్భాషలాడారని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగల ముఠా వలెనే ప్రవర్తించడం, వసూళ్లకు దిగడం, మామూళ్ళు వసూలు చేయడం వంటి దారుణాలకు వడిగడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పోలీసులు చొరవ తీసుకుని ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు చెప్పారు.

# ములుగు వార్త

## జర్నలిస్టు రమేష్‌ను పరామర్శించిన

### టీయుడబ్ల్యూజెహెచ్ 143 నాయకులు



**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన వి6 న్యూస్ రిపోర్టర్ కుంచం రమేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా, టీవి 5 సీనియర్ కరస్పాండెంట్, టీయుడబ్ల్యూజేహెచ్ 143 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఆర్ లెనిన్, వి 6 ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ జర్నలిసున కృష్ణ మోహన్, టీవీ 9 సీనియర్ జర్నలిస్టు పెద్దిష్, ప్రైమ్ 9 న్యూస్ సీనియర్ జర్నలిస్టు తిరుపతి, ములుగు జర్నలిస్టులు గాదం దేవెందర్, గుగ్గిళ్ల సుజన్‌లు పరామర్శించి తమ సానుభూతి వ్యక్తం చేశారు. రమేష్ వీలైనంత త్వరగా కోలుకోవాలని వారు ఆ దేవుడిని ప్రార్థించారు.

## టెస్సా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :**



టెస్సా ములుగు జిల్లా కమిటీ కన్వీనర్ భూక్య లాల్ నాయక్ ఆధ్వర్యంలో ములుగు ప్రణాళిక అధికారి కార్యాలయంలో టెస్సా డైరీ, క్యాలెండర్ ముఖ్య ప్రణాళిక అధికారి ఎం. ప్రకాశ్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డి. సాంబయ్య కేంద్ర ఈసీ సభ్యులు హైదరాబాద్ హాజరుకాగా ఆయనను మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్య క్షులు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య, ఉపాధ్యక్షులు యు. లక్ష్మీ నారాయణలు పాల్గొన్నారు. నూతనంగా టీఎన్జీవోస్ ములుగు జిల్లా యూనిట్ ఏకగ్రీవంగా ఎన్నికకాగా ములుగు జిల్లా యూనిట్ ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనిట్ నాయకులు బానోతు జవహర్ లాల్, గుగులోతు శ్రీనివాస్, కుమార స్వామి, జి. రమాదేవి, కిషొర్ కుమార్, బానోతు శ్రీనివాస్, ఎన్. వంశీ, జి. తిరుపతి, పి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం



**ఏటూర్‌నాగారం, జనవరి 29, ప్రభాతవార్త:**

అనిమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ ములుగు జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి అదేశానుసారం ఏటూర్‌నాగారం ఆర్‌బిఎస్‌కె వైద్య బృంధం సోమవారం టి.టి.డబ్ల్యూ.యుర్.జె.సి (బి) స్పోర్ట్స్ పాఠశాల మరియు కళాశాలలో 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సోమవారం వైద్య బృంధం ఎనిమియా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల ఎత్తు, బరువు, రక్త హీనతను నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన రక్త హీన తతో బాధ పడుతున్న విద్యార్థులకు ఐరన్, పోలిక్‌యాసిడ్ ట్యాబ్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థులకు పోషక ఆహార నియ మాలతో పాటు వ్యక్తిగత పరి శుభ్రత, పరిసరాల పరిశుభ్రతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజారామ్, ఆర్‌బి ఎస్‌కె వైద్యులు డా. నరహరి, సుజాత, ఫార్మసిస్టు భాస్కర్, ఏఎన్‌ఎం రజని, కళాశాల ఏఎన్‌ఎం శంకరమ్మ, ఉపాధ్యాయ బృంధం పాల్గొన్నారు.

## బిల్ట్ కాలనీ గేట్‌కు నోటీస్ అంటించిన యాజమాన్యం

**మంగపేట జనవరి29, ప్రభాతవార్త**



మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ పున నిర్మాణం కోసం అడుగులు పడుతున్నాయి. అదే సమయంలో బిల్ట్ కార్మికులకు కోర్టు ద్వారా సెటిల్‌మెంట్ జరిగింది కనుక ఆకార్మికులకు బిల్ట్‌తో సంబంధం లేదని బిల్ట్ పరిసర ప్రాంతాల్లోకి ఎవరూ రావోద్దని సోమవారం బిల్ట్ కాలనీ గేట్‌కు అంటించారు. దీనితో కార్మికుల్లో ఆంధోళన మొదలైంది.

కోర్టు ఆదేశాల ప్రకారం బిల్ట్ ఆస్తులను మరో మేనేజ్‌మెంట్ స్వాధీనం చేసుకున్నదని ఎవరూ కూడా దానిని అతిక్రమించ రాదని అతిక్రమిస్తే కోర్టు ఆదేశాలను వ్యతిరేకించినట్లు అవుతుందని, అదే విధంగా బిల్ట్ ఆవరణలో ఎటువంటి కార్యకలాపాలు చేయరాదని. అదే విధంగా బిల్ట్ ఆవరణలోకి ఎవరూ ప్రవేశించ రాదని ఆవిధంగా చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ నూతన యాజమాన్యం నోటీసు బోర్డు ఏర్పాటు చేయడంతో బిల్ట్ కార్మికులకు, బిల్ట్‌కు ఎటువంటి సంబంధం లేదని తేల్చడంతో కార్మికుల్లో ఆంధోళన మొదలైంది. వారికి అన్యాయం జరిగింది ఎవరూ పరిగణలోకి తీసుకో లేదు దీనితో కార్మికులు ఆంధోళన చెందుతున్నారు. ఆనోటీస్ బోర్డును నూతన మేనేజ్‌మెంట్ పేరుతో ఉంది.

## చిత్ర కళాకారుడికి సన్మానం. జ్వాలా ట్రస్ట్

**మంగపేట జనవరి29, ప్రభాతవార్త**



జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిత్ర కళా ప్రతిభా వంతుడికి జ్వాలా ట్రస్ట్ సన్మానం చేయడం జరిగిందని ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ మాట్లాడుతూ చిత్రకళలో గత 15సంవత్సరాలుగా ఎన్నో అరుదైన గొప్ప చిత్రాలు గీసి జన వృదయాన్ని ఆకట్టుకున్న విన్నూ ఆర్ట్ వినోద్ ఎంతో గొప్ప అరుదైన ప్రతిభ కలిగిన దుగినేపల్లికి చెందిన ఆజ్మీరా వినోద్‌ను కలిసి సోమవారం ఆయనను సన్మానించారు. ఈసమాజంలో ప్రతిభా వంతులు వారి ప్రతిభ కల్పించకుండా ఉండటానికి కారణం వారి ఆర్థిక పరిస్థితులు పేద కుటుం బంలో పుట్టడం వల్ల ఎంతో ప్రతిభ ఉన్నా కానీ సమాజానికి కన్పించ కుండా పోతుంది అటువంటి ప్రతిభావంతుల్ని తమ ట్రస్ట్ ధ్వారా ఈసమాజం ముందుకు తేవాలనేదే తమ ఉద్దేశమని ఇటువంటి ప్రతిభా వంతులకు సమాజంలో దక్క వలసిన గౌరవం, వారు పొందవలిసిన విలువ దక్కడం లేదని వారికి తగిన విలువను ఇచ్చి గౌరవించాలనేదే తమ ఉద్దేశమని జ్వాలా ట్రస్ట్ ద్వారా ప్రతిభా వంతులను గొప్ప స్థాయికి చేర్చడానికి మేము వారికి ఎల్లప్పుడూ తోడు ఉంటామని అధ్యక్షులు కోడెల నరేష్ అన్నారు. ఈకార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ గౌరవ సలహాదారులు కొల గట్ల నరేష్‌రెడ్డి, సయ్యద్‌బాబా, వైస్ చైర్మెన్ పుల్లంశెట్టి అజయ్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, కార్యదర్శి ఆత్మకూరి సతీష్, ప్రచార కార్య దర్శి గగ్గూరి మహేష్, ఎండీ ఇంతియాజ్, కోశాధికారి కొండపర్తి నాగేష్, మీడియా ఇంచార్జి కర్రి రామ్‌మోహన్, సతీష్, ఉజ్వల్ పాల్గొన్నారు.

## గురుకుల కళాశాల పీడిని సన్మానించిన అధ్యాపక బృంధం

**ఏటూర్‌నాగారం, జనవరి 29, ప్రభాతవార్త:**



స్థానిక టిటిడబ్ల్యూ యుఆర్‌జెసి (బాయ్స్) స్పోర్ట్స్ కళాశాల పిడి రమణను కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాత్మిక బృంధం సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజారామ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో కబడ్డి, వాలీబాల్, ఖో.. ఖో కళాశాల విద్యార్థులను పాల్గొనే విధంగా తీర్చి దిద్దిన కళాశాల పిడి రమణను సన్మానించడం జరిగిందని తెలిపారు. పీడి.రమణ గతం లో ఏడుసార్లు బెస్ట్ పీడి అవార్డును అందుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయిలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు దినేష్,, వివేక్, రాకేష్, రాజు, సాయి, సాయిమన్, మోహన్, అరవింద్‌లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జోషఫ్ జాన్, శ్రీలత, రాజ్యం, జయ్‌పాల్, వీరన్న, మోతీలాల్, మోహన్, నర్స య్య, సదానందం, రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. .

## ఏఎన్‌ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### -యంపిడిఓ నరసింహమూర్తి

**మల్హార్‌రావు, జనవరి 29, ప్రభాతవార్త**

మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ ఆవరణలో గల ఆరోగ్య ఉపకేంద్రాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి నరసింహమూర్తి ఆకస్మీకంగా తనిఖీ నిర్వహించి సిబ్బంది హాజరు పట్టికను, రికార్డులను, మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ..ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆరోగ్య ఉపకేంద్రంలో మౌళిక వసతుల కల్పనపై ఆరా తీశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఏఎన్‌ఎం, ఆశాలు పాల్గొన్నారు.



# ప్రజలకు సేవలు అందించిన వారిని ఎప్పుడు మరువరు



దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త

ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు ముడిచిపోరాని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్‌లు అనునిత్యం ప్రజల మధ్యలో ఉండి సేవలు చేసిన వారిని ఎప్పుడు మదిలో ఉంటారన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన వారిని హృదయంలో ఉంచుకుంటారన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, సూపరిడెంట్ రవికుమార్, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, నీలం పైడయ్య, తోకల మంజుల నర్సింహారెడ్డి, పెండ్యాల మమత రాజు, రేవూరి సురేందర్‌రెడ్డి, మొగ్గం మహేందర్, ఇట్టబోయిన స్వామి, చుక్క రమేష్, కొర్ర మదు, లింగంపల్లి ఉమారవీందర్, ముదురకోల శారద కృష్ణ, ఏడెల్లి రజిత ఉమేష్‌రెడ్డి, ఇమ్మడి యుగేందర్, తిరుపతిరెడ్డి, ఎంపిటిసిలు పిండి కుమారస్వామి, బండి జగన్నాథం మోర్తాల రాజు, చింత లావణ్య యుగేందర్, నగనబోయిన మమత మోహన్, మాలోతు చంద్రునాయక్, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, తొట్ల కృష్ణవేణి, వనమాల తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ పలితాలు వస్తాయని ఆదర్శవాణి పాఠశాల చైర్మన్ నగనబోయిన రవియాదవ్ అన్నారు. మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెళ్లి పాఠాలు బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బుచ్చయ్యయాదవ్, బానుచందర్, శశిధరచారి, సుధాకర్, రవియాదవ్, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సిసిఐ పత్తి కొనుగోళ్ల గడువును పెంచాలి

-కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు



కాటారం, జనవరి 29, ప్రభాతవార్త

సిసిఐ పత్తి కొనుగోళ్లు రేపటి వరకు మాత్రమే కొనుగోలు చేస్తామని, తరువాత పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని ప్రకటనలో తెలుపడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని కిసాన్ సెల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మండల అధ్యక్షులు తోడె మాధవరెడ్డిలు తెలిపారు. ఇప్పటికి కూడా కూలీలు దొరుకక చాలా మంది చేనులలో పత్తి ఉందని, కావున దీన్ని దృష్టిలో పెట్టుకొని సిసిఐ పత్తి కొనుగోళ్లను నిలిపి వేయకుండా నెలరోజుల వరకు గడువు పెంచాలని వారు కోరారు. సిసిఐ కొనుగోళ్లను నిలిపి వేస్తే చాలామంది రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటారని తెలిపారు. కావున రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సిసిఐ పత్తి కొనుగోళ్ల గడువును పెంచాలని అన్నారు.

## మహనీయుని విగ్రహన్ని ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతం

-డిసిసి ఉపాధ్యక్షులు, ఎంపిటీసీ మంచినీళ్ల దుర్గయ్య



కాళేశ్వరం, జనవరి 29, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని మద్దులపల్లి కూడలి వద్ద సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహన్ని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు అన్నారం ఎంపిటీసీ, డిసిసి ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య ఆవిష్కరించారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో భాగమవడం ఎంతో సంతోషానిచ్చిందన్నారు. సమాజంలో ప్రతి పౌరుడు అంబేద్కర్ బాటలో నడవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, అన్నారం సర్పంచ్ రమ-శేఖర్, మద్దులపల్లి ఉపసర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హైదర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెంపుడు జంతువులకు యాంటీ వ్యాక్సిన్

కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 29, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలకేంద్రంలోని పశువైద్యశాలలో నేడు పెంపుడు జంతువులకు, కుక్కలకు యాంటీ రేబిస్ అనే వ్యాక్సిన్ వేయబడునని పశువైద్యాధికారి టి.మల్లేష్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధీకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# కోతకు గురైన కరకట్టను సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ



ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :

ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామంలో గోదావరి కరకట్ట కోతకు గురి కావడంతో జిల్లా అదనపు కలెక్టర్ పీ.శ్రీజ కరకట్టను సందర్శించారు. ఈ విషయంపై కలెక్టర్‌కు వివరిస్తూ రామన్నగూడెం గ్రామంలో గోదావరి వరద తాకిడికి కరకట్ట కూలిపోవడం జరిగిందని, దానికి అనుగుణంగా బండలు, సిమెంట్ బస్తాలు తెచ్చి వేయడం జరిగిందని, ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి నది పుష్కరఘాట్ 5.5 కిలోమీటర్ల వద్ద నుండి 7.070 పుష్కరఘాట్ శివాలయం వరకు ఒడ్డు మొత్తం కొట్టుకుపోవడం జరిగింది. బండలు మొత్తం కొట్టుకుపోయాయి కావున మాకు దానికి శాశ్వత పరిష్కారంగా కాంక్రీట్ వాల్ గోడ నిర్మించాలని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఎంపీటీసీ అల్లి సుమలత, శ్రీనివాస్, గ్రామ ప్రజలు విన్నవించారు. అలాగే ఏటూరునాగారం నుండి రామన్నగూడెం వరకు రోడ్డు సాంక్షన్ అయ్యి పనులు జరుగుతున్నప్పటికి రామన్నగూడెం గ్రామంలో రెండు వైపులా సైడ్ డ్రైనేజీ లేకపోవడం రోడ్డు పోసినప్పటికి పరిస్థితి దయనీయంగా మారిందని, గ్రామపంచాయతీ ప్రహరీ గోడ సైజ్ డ్రైనేజీ నిధులు సాంక్షన్ చేయించాలని గ్రామ ప్రజలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్, జడ్పీటీసీ ప్రసన్నరాణి, జడ్పీ కో.ఆప్షన్ సభ్యురాలు వలియాబి, ఇరిగేషన్ డీఈ గ్రామకార్యదర్శి జ్యోతి, సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ భవనాల ప్రారంభం

-పాల్గొన్న జడ్పీటీసీ కోమల-రాజిరెడ్డి, ఎంపిపి మలహర్ రావు

మల్హార్‌రావు, జనవరి 29, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల మేజర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని, మండలంలోని అడవాలపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని సోమవారం జడ్పీటీసీ అయిత కోమల-రాజిరెడ్డి, ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..20లక్షల వ్యయంతో తాడిచర్ల, అదేవిధంగా 24లక్షల వ్యయంతో అడవాలపల్లి గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాలు అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. పిఏసిఎస్ ఛైర్మన్ చెప్యాల రామారావు, తాడి చర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, అడవాలపల్లి సర్పంచ్ అజ్మీర రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, కార్యదర్శులు శేఖర్, సునీత, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం

కొండమల్లేపల్లి 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద, మధ్య తరగతి మున్నూరు కాపులను ఆదుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు సోమవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి నిధులు కేటాయించాలి. తద్వార మున్నూరు కాపుల అభ్యున్నతికి పాటుపడాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లా కేంద్రాలలో ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థినీ విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణం కోసం రెండెకరాల స్థలాన్ని కేటాయించి మూడు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి. జనాభా ప్రాతిపదికన



మాకు అన్ని రంగాల్లో రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలి. కోకాపేటలో మున్నూరు కాపులకు గత ప్రభుత్వం ఐదు ఎకరాల భూమి మరియు ఐదు కోట్ల రూపాయలు కేటాయించారు.

# సీతక్క తల్లిదండ్రులకు సన్మానం

**మంత్రి సీతక్క తల్లిదండ్రుల జన్మ ధన్యం**
**ములుగు జిల్లా డీడబ్ల్యూఓ ఇ. ప్రేమలత**
**సీతక్క తల్లిదండ్రులను స్ఫూర్తిగా తీసుకోవాలి**
**సంస్థ గౌరవాధ్యక్షులు మడుగూరి నాగేశ్వర్ రావు**



*ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :*
పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తల్లిదండ్రులను వరంగల్ జిల్లాకు చెందిన అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని జగ్గన్నపేట గ్రామంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మహిళా సంక్షేమ అధికారి ఈసంపల్లి ప్రేమలత మాట్లాడుతూ మంత్రి సీతక్క తల్లిదండ్రుల జన్మ ధన్యమని అన్నారు. నేటి సమాజంలో మహిళల పట్ల వివక్షత చూపుతున్న పరిస్థితుల్లో సీతక్క తల్లిదండ్రులైన సమ్మయ్య, సమ్మక్కలు తమ బిడ్డను ఉన్నత స్థాయికి తీసుకుపోవడానికి అహర్నిశలు శ్రమించారని తెలిపారు. బేటీ బచావో బేటీ పడావో ప్రధానమంత్రి నినాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి స్వచ్ఛంద సంస్థ ఇలాంటి తల్లి దండ్రులను ఆదర్శంగా తీసుకొని సన్మా నించడం గొప్ప మానవతావాదమని పేర్కొన్నారు. సీతక్క లాంటి స్త్రీని ఆదర్శంగా తీసుకొని ప్రతి తల్లిదండ్రి తమ ఆడపిల్లలకు జన్మనిచ్చి వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తే ఎంతవరకైన ఎదుగుతారని తెలిపారు. మంత్రి సీతక్క తల్లిదండ్రులను స్ఫూర్తిగా తీసుకొని ఆడ పిల్లల తల్లిదండ్రులు ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు మడుగూరి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి ఎలాంటి సౌకర్యాలు లేకున్నా పట్టుదలతో నిజాయితీతో కష్టపడి చదువుకొని రాష్ట్రంలోని మహిళా లోకానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త ఎండీ. ఇక్బాల్ పాషా, జగ్గన్నపేట గ్రామస్తులు వెంకన్న, శ్యాం, శ్రీనివాస్, బత్తిని సాంబయ్య, గురువారెడ్డి, నక్కు బాయి, లచ్చమ్మ, బొందమ్మ, కారోబార్ ఆరేందుల సాంబయ్య తదితరులు పాల్గొ న్నారు.

# డివార్మింగ్ మాత్రలు పిల్లలందరికి అందించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో**

*మహబూబాబాద్,జనవరి29,ప్రభాతవార్త*
రాష్ట్రప్రభుత్వం పంపిణీ చేసే డివార్మింగ్ మాత్రలను పిల్లలందరికి అందేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యశాఖ అధికారి అంబరీష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 12 డివార్మింగ్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్య క్రమంలో భాగంగా 1–19సంవత్సరాల వయస్సు గల 1,77,534మంది పిల్లలకు డివార్మింగ్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందన్నారు. 1-2సంవత్సరాల పిల్లలకు సగం మాత్రలు, 2–19 సంవత్సరాలు ఉన్న పిల్లలకు పూర్తి మాత్రలు ఇవ్వడం జరుగు తుందన్నారు. ఫిబ్రవరి12న ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు భోజనం అనంతరం పరిశుభ్రతపై అవగాహన కల్పించి ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా ఇవ్వాలని కోరారు. ఆ మాత్రలను అక్కడే మింగించాలని ఇంటికి ఇవ్వరాదని సూచించారు. ఈ మాత్రల వలన ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్ ఉండదని ఆ రోజున మాత్రలు వేసుకొని పిల్లలకు అదేనెల 19వ తేదీన మాప్ ఆప్ రౌండ్‌లో వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమా వేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, పిఒ డాక్టర్ నాగేశ్వర్‌రావు, సుధీర్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారులు, సీడీపీఓ రమాదేవి, డీఈఓ రామారావు, డిఎఈవో సత్య నారాయణ, డిడబ్ల్యూవో వరలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, వడ్డెబోయిన శ్రీనివాస్, కెవి రాజు, పురుషోత్తం, గీత శ్రీనివాస్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ కోదండరాం సార్‌ను విమర్శించే స్థాయి కేటీఆర్‌ది కాదు

*నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త*
నర్సంపేట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరాంసార్‌ను గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ పదవీ ఇవ్వడాన్ని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ వ్యతిరేకించి మాట్లాడడం అవివేకమని తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సార్ గురించి కేటిఆర్ అవివేకంగా మాట్లాడటం తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్న సారు పట్ల మీ యొక్క ప్రవర్తనను సారును ఇంత నిర్బంధించిందో సారు ఇంటిపై అర్థరాత్రి తలుపులు పగలగొట్టి దాడి చేశారో తెలంగాణ ప్రజలు ఇంకా మరువలేదు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కోదండరాం సార్‌ని మీరు ఎందుకు గుర్తించలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసిఆర్ సారు వెంట ఉండి తెలంగాణ ఉద్యమాన్ని హైజాక్ చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత తొమ్మిదిన్నర సంవత్సరాలు మీదు ప్రభుత్వంలో ఉన్నారు. వాస్తవానికి వస్తే కోదండరాం సార్ లేనిదే కేసిఆర్ ముఖ్య మంత్రి అయ్యూదా నువ్వు ఎక్కడో అమెరి కాలో ఉండి ఏం చేసేవాడివో తెలియని పరిస్థితిలో తెలంగాణ ప్రభు త్వం ఐటి మంత్రి అయ్యావాడివా అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజల ఆవేశానికి లోను గాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావీద్, ఎండి. సందాని, గుంటి సంజీవ, సాంబరాతి మల్లేషం, సోల్తి సాయికుమార్, మహమ్మద్ నుమాన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ప్రజావాణిలో అర్జీదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్లు పర్మార్ పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ప్రజావాణిలో 64అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న ఆర్జీల గురించి ఆరా తీశారు. లింగాల ఘణపురం మండలం కుందారం గ్రామానికి చెందిన గుగ్గిలి ఐలయ్య భూమి తగాదాల కొరకు దరఖాస్తు చేసుకోగా, జనగామకు చెందిన ఎండి.ఇమ్రాన్ విద్యా శాఖకు సంబంధించి ఉపాధి కల్పనకు దరఖాస్తు చేయగా, స్టేషన్‌ఘన్‌పూర్ మండలానికి చెందిన గాదె చిట్టిబాబు మీసేవ మంజూరుకు, రఘునాథ పల్లికి చెందిన బి.సందీప్ సదరన్ సర్టిఫికెట్ ఇప్పించుటకు వినతిపత్రం సమ ర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, ఆర్డీవోలు మురళీకృష్ణ, రాంమూర్తి, డీఆర్‌డీవో మొగులప్ప, సీపీఒ ఎస్‌కె.ఇస్మాయిల్, డీఈవో రాము, డీపీవో రంగాచారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డీడబ్ల్యువో జయంతి, డీఏవో వినోద్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, డీపీవో రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**- కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన**

*భూపాలపల్లి రూరల్, జనవరి 29 ప్రభాతవార్త:*




రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కారల్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు స్మరణ్, రాజులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చొరవ చూపి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు కిషోర్, నరేష్, కోటేష్, విష్ణు, స్వామి, అభిరాంలు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే

*పాలకుర్తి, జనవరి 29 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎంపీడీవో అశోక్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా 19మంది లబ్ధిదారులకు రూ.19లక్షల 2వేల 204విలువైన కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, లబ్దిదారులు మధ్య దళారులను ఆశ్రయించి డబ్బులు ఇవ్వవద్దన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదర్, ఎంపీటీసీ కమ్మగాని మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, బైరు భార్గవ్, గాదెపాక భాస్కర్, లావుడ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల ఈ-కేవైసి గడువు పెంపు

**ఫిబ్రవరి చివరి వరకు అవకాశం**

*పోచమ్మమైదాన్, జనవరి 29 ప్రభాతవార్త*
రాష్ట్రంలోని రేషన్‌కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రేషన్ కార్డుదారులు ఈ -కేవైసీ చేసుకునేందుకు ఈనెల 31తో గడువు ముగియనుండగా ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు గడువును పొడిగించింది. ఫిబ్రవరి చివరి వరకు ఈ-కేవైసికి అవకాశం ఇస్తున్నట్లు రాష్ట్ర సివిల్ సప్లయ్ శాఖ ప్రకటించింది. ఈనెల 31 వరకే గడువు ఇవ్వడంతో రేషన్ షాపుల ఎదుట కార్డుదారులు భారీ క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు సుమారు 75 శాతం మంది రేషన్ కార్డులు దారులు ఈ-కేవైసి పూర్తి చేసుకున్నట్లుగా తెలుస్తోంది. మరో రెండు రోజులే ఉండడంతో గడువు పెంచాలని పెద్ద ఎత్తున వినతులు రావడంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం గడువు తేదిని వచ్చేనెల చివరి వరకు పొడిగించింది.

# బల్దియాలో ప్రతీ బుధవారం రెవెన్యూ పరిష్కార మేళా

*వరంగల్ మున్సిపాలిటీ, జనవరి 29 ప్రభాతవార్త :*
బల్దియాలో రెవెన్యూ(పన్నుల) పరిష్కార మేళా నిర్వహించనున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. ప్రతీ బుధవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు బల్దియా ప్రధాన కార్యాలయంలో టాక్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి మేళా యందు నూతన ఇంటి నిర్మాణం యొక్క ఇంటి పన్ను విధించడం, ఇంటి పన్ను సవరణ, ఇంటి యజమాని యొక్కపేరు సవరణ, ఇంటి నెంబర్ సవరణ, ఖాళీ స్థలం పన్ను విధించడం, ఖాళీ స్థలం పన్నునుంచి ఇంటిపన్నుగా మార్చడం జరుగుతుందని, ఇట్టి చక్కని అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని టాక్స్ సంబంధ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఈసందర్భంగా కమిషనర్ ప్రజలను కోరారు.

# జర్నలిస్టులకు అండగా నిలుస్తా

## పరకాల సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

<u>నడికూడ,ప్రభాతవార్త:</u>

పరకాల పట్టణంలోని సీనియర్ జర్నలిస్టు 'వార్త' దినపత్రిక పరకాల ఆర్‌సి ఇంచార్జ్ పరుశురాం ఇల్లు ప్రమాదవశాత్తు శనివారం దగ్ధం కాగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సందర్శించి జర్నలిస్టు పరుశురాంను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యు లకు మనోధైర్యాన్ని కల్పించి తన వంతు సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను వార్తల రూపంలో ప్రభుత్వానికి



తెలియ జేస్తూ ప్రజలకు,ప్రభుత్వానికి వారదిగా జర్న లిస్టులు ఉంటారని సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు.ఎలాంటి జీతభత్యాలు లేకుండా సమాజ భాద్యతతో పని చేస్తున్న జర్నలిస్టులకు ఎలాంటి ఆపద కలిగినా అండగా నిలుస్తానని తెలిపారు.ప్రభుత్వం ద్వారా కూడా జర్నలిస్టు పరుశురాంకు సహాయ సహ కారాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వార్త హన్మకొండ బ్యూరో సోమిడి అంజన్‌రావు,పాత్రికేయ మిత్రులు బొమ్మ అశోక్,శ్రీను,కాంగ్రేస్ పార్టీ పరకాల మండల అద్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల అద్యక్షులు బుర్ర దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్ జయమ్మ, సీనియర్ నాయకులు, ప్రజాప్రతి నిదులు, కార్య కర్తలు, పాల్గొన్నారు.



# వార్డుల్లో పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యేక అధికారులు

## -జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌భాషా

<u>వరంగల్ మున్సిపాలిటీ, జనవరి 29 ప్రభాతవార్త :</u>

వార్డుల్లో పటిష్ఠ పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని సానిటేషన్, పన్నుల వసూలు, పట్టణ ప్రణాళిక విభాగఅంశాలపై సమీక్షించి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతీ వార్డులో ఖచ్చితంగా 30నుంచి 40మంది పారిశుధ్య సిబ్బంది ప్రతీరోజు విధుల్లో ఉండాలని, విలీన గ్రామాల్లో నలభైమంది విధుల్లో ఉండాలని, క్షేత్రస్థాయిలో తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, అట్టి క్రమంలో విధుల్లో లేకుంటే చర్యలు తప్పవని, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. పారిశుధ్య సిబ్బంది బయోమెట్రిక్ హాజరువేసి విధుల్లో లేకుంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్‌లకు వారి డివిజన్‌లలో ఎన్ని స్వచ్ఛ ఆటోలు పనిచేస్తున్నాయో కనీస అవగాహన కలిగి ఉండాలని, కమర్షియల్ నిర్మాణాల ఆక్రమణలు, పార్కింగ్ సంబంధిత సమాచారంతో ప్రణాళిక తయారుచేయాలని, ఆక్రమణలు కూల్చివేతలు చేపట్టాలని,టీఎస్ బీపాస్ సంబంధ సమాచారం అందుబాటులో ఉండాలని, రెవెన్యూ అధికారులు, బిల్ కలెక్టర్లు పన్నుల వసూళ్లకొరకు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణకు అనుగుణంగా వసూల్లు జరుపాలని, ట్రేడ్ వసూల్లలో లక్ష్యాన్ని చేరుకోవాలని, పన్నులు చెల్లించకుంటే దుకాణాలు సీజ్‌చేయాలని, నల్లా కనెక్షన్లలో వసూళ్లలో టాప్ వంద బకాయిలను గుర్తించి వాటి వసూళ్లపై దృష్టిసారించాలని, రాబోయే రెండునెలలు పన్నుల వసూళ్లకు అత్యంత కీలకం అని, ప్రతీ వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని, బిల్ కలెక్టర్‌ను



నియమించి వసూళ్ల వేగం పెరిగేలా చూస్తామన్నారు. ముఖ్యంగా ఆరోగ్యాధికారి, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, శానిటరి సూపర్‌వైజర్‌లతో ప్రతీ రోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సానిటేషన్ మెరుగుపడేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు అనిసుర్ రషీద్, రవీందర్‌యాదవ్, ఎస్‌ఈలు కృష్ణరావు,ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్ఓ డా.రాజేష్, సిటీప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# బల్దియా ప్రజావాణిలో వెల్లువెత్తిన వినతులు

## ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన కమిషనర్

<u>పోచమ్మ మైదాన్, జనవరి 29 ప్రభాతవార్త</u>

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం బల్దియా ప్రధాన కార్యాల యంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికా రులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ -27, హెల్త్ అండ్ శానిటేషన్ -09, ప్రాపర్టి టాక్స్(రెవెన్యూ) -15, టౌన్ ప్లానింగ్- 52 మొత్తం 103గా అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు అనిసుర్



రషీద్, రవీందర్ యా దవ్, ఎస్‌ఈలు కృష్ణా రావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటి ప్లానర్ వెంకన్న, బయాలసిస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, కృష్ణారెడ్డి, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి

### -కలెక్టర్ సిక్తాపట్నాయక్

<u>ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:</u>

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్ర మాన్ని నిర్వ



హించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యా దులను ఆయా శాఖల అధి కారులు పరిష్క రించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి 102 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## గ్రాడ్యుయేట్‌లో ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

<u>చెన్నారావుపేట, జనవరి 29, ప్రభాతవార్త</u>



డిగ్రీ పూర్తి చేసిన ఓటర్లు ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను తమ ఓటును నమోదు చేసుకోవాలని పిటిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం చెన్నారావుపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పిఆర్‌టి యుటీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఫామ్-18 ఉపాధ్యాయులకు అందజేశారు. ఫిబ్రవరి 6వ తేది లోపు వారితో పాటు, వారి కుటుంబాల్లో, తమ పరిధిలో ఉన్నటువంటి గ్రాడ్యూయేట్ పూర్తి చేసిన అభ్యర్థులు ఓటును నమోదు చేసుకునే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనుపాటి పాపమ్మ, బైరి సరళ, మండల అధ్యక్షులు పీ.సురేందర్, ప్రధాన కార్యదర్శి మహేందర్, రాష్ట్ర బాధ్యులు పోలెపల్లి రవి, మండల బాధ్యులు ఇంద్రసేనారెడ్డి, అనిల్‌కుమార్, పూదోట సంతోష్‌కుమార్, అనుపమా అమీనా, కృష్ణా, నర్సింహారెడ్డి, కన్యదార, అనిల్, లకుపతి, రజిని తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ లైబ్రరీల ఏర్పాటుకు చర్యలు

మొదటి పేజి తరువాయి



సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈమేరకు మొబైల్ లైబ్రరీలను ఏర్పాటు చేయా లని తెలిపారు. ప్రతీ పాఠశాలలో మొబైల్ లైబ్రరీల ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వ హించా లన్నారు. దీంతో విద్యార్థులకు పుస్తక పఠనం అల వరు తుందని ఆయన వివ రించారు. అంతేగాక చిన్నారుల మానసిక వికాసం మరింతగా పెంపొందు తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమా వేశంలో డీపీవో రంగాచారి, డీఈవో కె.రాము, జిల్లా గ్రంథాలసంస్థ కార్యదర్శి ఎం.సుధీర్‌పాల్గొన్నారు.


## రేపటితో ముగియనున్న డా.బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ అడ్మిషన్స్

### సికెం కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.శశిధర్ రావు

<u>పోచమ్మ మైదాన్, జనవరి 29, ప్రభాతవార్త</u>

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో 2023-2014 విద్యా సంవత్సరానికి డిగ్రా అడ్మిషన్స్ జరుగుతున్నాయని, వరంగల్ నగరం దేశాయిపేటలో గల సికెఎం, ప్రభుత్వ కళాశాల అభ్యాసకుల సహాయ కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎ.ధర్మారెడ్డి, ప్రిన్సిపాల్ డా.జి.శశిధర్‌రావు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఇంటర్, లేదా ఓపెన్ ఇంటర్, లేదా రెండు సంవత్సరాల ఐటిఐ లేదా డిప్లొమా పూర్తి చేసి ఆసక్తి కలిగిన వారు జనవరి 31వ తేదీ లోపు బిఆర్ఏఓయు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని సంబంధిత సర్టిఫికెట్స్‌తో సహాయ కేంద్రానికి వచ్చి వెరిఫికేషన్ చేసుకుని వారికి నిర్ధారించిన ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించి ఆడ్మిషన్ పొందగలరని తెలిపారు. అదేవిధంగా రెండవ, మూడవ సంవత్సరం ట్యూషన్ ఫీజు చెల్లించే వారు కూడా జనవరి 31వ తేదీలోపు చెల్లించవచ్చని తెలిపారు. సంబంధిత పూర్తి వివరాలకు సహాయ కేంద్రానికి గాని లేదా 7382929618 నెంబర్‌పై సంప్రదించ గలరని పేర్కొన్నారు.

# జనగామ వార్త



## కాంగ్రెస్‌పార్టీ జనగామ పట్టణ 15వార్డు కమిటీ ఎన్నిక

*జనగామ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :*





జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ జనగామ పట్టణంలోని వివిధ వార్డుల వారీగా అనుబంధ సంఘాలను క్షత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆదేశానుసారం సోమవారం సంజయ్‌నగర్‌లోని చమన్ వద్దగల కమ్యునిటిహాల్ ప్రాంగణంలో 15వ వార్డు అనుబంధ సంఘాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 15వ వార్డు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా మల్లోజు గిరిబాబు, ప్రధాన కార్యదర్శిగా రాజబోయిన వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా మల్గ శ్రీశైలం, బంద సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా ఇరుగు కృష్ణ, కోశాధికారిగా జేరిపోతుల ప్రభాకర్, యువజన విభాగం అధ్యక్షునిగా పానుగంటి ప్రవీణ్, కార్యదర్శిగా స్థానిక సాయి, గుర్రపు సంపత్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా బీదాని భాగ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, మేడె శ్రీను, సిద్దం శివకుమార్, శ్రీశైలం, బనుక శివరాజ్‌యాదవ్, ఆలేటి సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

## చౌడారం కేజీబీవీలో మూఢనమ్మకాలపై అవగాహన

*జనగామ రూరల్, జనవరి 29 ప్రభాతవార్త :*

విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో సోమవారం జనగామ మండలం చౌడారం గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో మూఢనమ్మకాలను నమ్మకూడదని సైన్స్‌పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా కేజీబీవీ చౌడారం స్పెషల్ ఆఫీసర్ డి.రాణి వ్యవహరించగా, ముఖ్య అతిథిగా ఎస్ఐ ఎం.శ్వేత హాజరయ్యారు. అతిథులుగా జీవై.గిరిఫౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిల సోమనరసింహచారి, ప్రజావాగ్గేయకారులు సాంబరాజు యాదగిరి, విజ్ఞాన దర్శిని జిల్లా ఆర్గనైజర్ బి.కృష్ణ, మండల పంచాయతీ అధికారి సురేష్‌కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, ఎస్ఐ ఎం.శ్వేత మాట్లాడుతూ మూఢనమ్మకాలను నమ్మవద్దని, సైన్స్‌పై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా మాయలు, మంత్రాల్లో ఎలాంటి ట్రిక్స్ ఉపయోగిస్తారని, గాజుపెంకుల మీద నడిపించడం లాంటి వివిధ రకాల ప్రయోగాలు చేసి విద్యార్థులలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినుల బృందం పాల్గొన్నారు.



## అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేయాలి

### -జడ్పీచైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ

*బచ్చన్నపేట, జనవరి 29 ప్రభాతవార్త :*



గ్రామాల్లోని సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేసి వాటిని పరిష్కరించాలని జడ్పీచైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ కోరారు. సోమవారం ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మృతిపట్ల రెండునిముషాల మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం నిర్వహించిన సభకు తహసీల్దార్ విశాలాక్షీ, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఏపీఎం నాగేశ్వర్‌రావు, పీఆర్ఏఈ శ్రీనివాస్, ట్రాన్స్‌కో ఏఈలు రాజ్‌కుమార్, నర్సింహారెడ్డి, సీడీపీవో రమాదేవి, సూపర్‌వైజర్లు కవిత, మనోహరన, పశువైద్యాధికారి రామారావుతోపాటు సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ విశాలాక్షీ మాట్లాడుతూ రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ చేయించుకోవాలని, ఇందుకు ఫిబ్రవరి నెలావరకు అవకాశం కల్పించిందన్నారు. విదునయత్ సమస్యలపై అధికారులు స్పందించడం లేదని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకరాగా ఎంపీపీ ట్రాన్స్‌కో ఏఈలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది ఎవరూ సాయంత్రం వేళలో అందుబాటులో ఉండడంలేదని సభ్యులు రవీందర్‌రెడ్డి, మసూద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై ఎంపీపీ స్పందిస్తూ డాక్టర్లు మూడు షిఫ్టులుగా డ్యూటీలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కాగా, సమావేశానికి డాక్టర్లు రాకుండా సిబ్బందిని పంపించడంపట్ల పలువురు ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యాసమస్యలపై పాఠశాలలో సమస్యలపై తనకు లేఖ ద్వారా అందించాలని జడ్పీచైర్‌పర్సన్ తెలిపారు. అనంతరం పలుసమస్యలపై ఆయా శాఖల అధికారులతో చర్చలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ పదవీకాలం ముగుస్తున్నందున మండలపరిషత్ తరుపున సర్పంచ్‌లకు శాలువాలు కప్పి సత్కరించారు. సర్పంచ్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్య, సర్పంచ్‌ఎంపీటీసీ సభ్యులు వడ్డేపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, దివ్య, స్వామి, కవిత, కరుణాకర్‌రెడ్డి, ఖలీల్బేగం, రవీందర్‌రెడ్డి, వెంకట్, మల్లేశం, భవాని, అరుణ, మసూద్, సక్కుబాయి, లలిత, మధుప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్‌ట్యాంక్ బహూకరణ

*రఘునాథపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :*



మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 2000-01 టెన్త్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పాఠశాలకు వాటర్‌ట్యాంక్‌ను సోమవారం అందించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు విద్యార్థులు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ముమ్మందు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు సతీష్, మల్లేశ్, అశోక్, కుమారస్వామి, యాకూబ్‌పాషా, స్వరూప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ భవనం ప్రారంభం

*బచ్చన్నపేట, జనవరి 29 ప్రభాతవార్త :*



మండలంలోని చిన్నరామన్‌చర్లలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం ప్రారంభించారు. గ్రామసర్పంచ్ ఎండి.ఖలీల్బేగం ఆజాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జడ్పీచైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీతోపాటు ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, ఎంపీటీసీ గుర్రాల లలిత, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్య, పంచాయతీ కార్యదర్శి బుర్ర భానుచందర్, ఉపసర్పంచ్ గుర్రాల సిద్దారెడ్డి, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రఘునాథపల్లి మండల సర్వసభ్య సమావేశం

*రఘునాథపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :*

మండలపరిషత్ కార్యాలయం సమీపంలోని రైతు వేదికలో ఈనెల 30న రఘునాథపల్లి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో హాషీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం10.30గంటలకు నిర్వహించే మండల సభకు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, ఎంపీపీ, జడ్పీటీసీలు, సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

*రఘునాథపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :*



జీఎంపీఎస్ క్యాలెండర్‌ను సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గొల్లకురుమల కమ్యునిటి హాల్ వద్ద ఆవిష్కరించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్, ఎంపీటీసీ పేర్ని ఉషారవి, జీఎంపీఎస్ నాయకులు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపసర్పంచ్ యాదరాములు, వార్డుసభ్యులు శాతవాసి నరేష్,జీఎంపీఎస్ కురుమ సంఘం పెద్దలు కొలుపుల రవి, పేర్ని నరసింహులు, ద్యావర మల్లేశ్, గ్రామ అధ్యక్షులు మాట్ల యాకయ్య, జిల్లా నాయకులు కావటి యాదగిరి, గుండెకుమార్, మరాఠి వీరస్వామి, జంపయ్య, ద్యావర యాకయ్య, లెనిన్ పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

*తరిగొప్పుల, జనవరి 29 ప్రభాతవార్త :*

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన వారు ఓటునమోదు చేసుకోవాలని తహసీల్దార్ కిష్టయ్యసోమవారం తెలిపారు. 2023 నవంబరు 1నాటికి డిగ్రీ అయిపోయి ఉండాలని, ఫిబ్రవరి 6, 2024తేదీ వరకు తమ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని, దీనికి కావాల్సిన పత్రాలు డిగ్రీ మెమో ఒరిజినల్, ఓటర్ ఐడీ కార్డు, పాస్‌ఫోటో, ఆధార్‌కార్డు జతచేసి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసినప్రత్యేక కౌంటర్‌లో అందచేసి ఓటుహక్కు పొందాలని, ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లో కూడా పొందవచ్చన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గతంలో గ్రాడ్యుయేట్ ఓటుహక్కు కలిగి ఉన్నవారు కూడా మళ్లీ కొత్త ఓటుహక్కు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రజాసేవలో ఎల్లప్పుడు ముందంజలోనే ఉంటా

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**

పదవి ఉన్నా లేకపోయిన ప్రజాసేవకు వెనుకాడేది లేదని ఎల్లప్పుడు ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తూనే ఉంటానని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో నేడు నర్సంపేటలోని పద్మశాలి ఫంక్షన్‌హాల్‌లో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎంపి సీతారాం నాయక్, ప్రముఖ అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నా ఓటమికి నేనే బాధ్యత వహిస్తున్నానని, ఎవరికోసం పార్టీ ఆగదు, కారు ఎక్కేవారు ఎక్కొచ్చు... దిగేవారు దిగొచ్చు. మూడు రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తల సమావేశం జరగాలి. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు అందుబాటులో ఉన్నాము. ఇప్పుడు కూడా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యం 24 గంటలు తెరిచే ఉంటుంది. స్టాఫ్ కూడా ఎప్పటికి అందుబాటులో ఉంటారు. త్వరలో పార్ల మెంట్ ఎన్నికలు రానున్నా యని పార్టీ నిలబెట్టిన ఎంపి అభ్యర్థిని గ్రామ, బూత్‌స్థాయి నుండి గెలిపించాలి. కాంగ్రెస్ పార్టీ వాళ్లు చిల్లర రాజకీయం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో అనుచితంగా వ్యవహరిస్తున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయింది. ఇంత వరకు రెండు ఎకరాలు పైబడి ఉన్న రైతులకి రైతుబంధుగాని పాఖలకు గోదావరి నీల్లు గాని ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు సంవ త్సరాలు పొడుగునా వ్యవసాయానికి నీళ్ల అందివ్వడం జరిగిందన్నారు. ఊళ్ళల్లో కరెంటు సమస్యలు వింటున్నాము, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వంద రోజులు గడువు మార్చి 14కి అయిపోతుందన్నారు. ఇప్పటి వరకు రూ.760 కోట్ల నిధులను నర్సంపేట అభివృద్ధి కోసం తీసుకురాగా ఆ పనులన్నింటిని స్థానిక ఎమ్మెల్యే ఆపాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ.760 కోట్ల రూపాయల గురించి చర్చ జరపాలన్నారు. అభివృద్ధిని ఆపాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 1360 పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వచ్చిన నిధులలో ఏ ఒక్క రూపాయి ల్యాప్స్ అయినా ఊరుకోమన్నారు. కొత్త పనులకు నిధులను తేవాల్సిన అవసరం లేదు, తీసుకువచ్చిన నిధులను ఉపయోగించుకుంటే చాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సీతారాంనాయక్, జడ్పిఫ్లోర్‌లీడర్ స్వప్న, వైస్ జెడ్పిచైర్‌పర్సన్ ఓడీసీఎంఎస్ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, పీఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**-ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్**

**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**




పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐ ఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. స్థానిక నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లోని ఏఐఎఫ్‌డిఎస్ అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గడిపాక బింధు అధ్యక్షత నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాని పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. బకాయిలు రాక చాలామంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ పాఠశాలలోని మౌళిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని కనీస భవనాలు ఫర్నిచర్ ఉపాధ్యాయులు మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు విద్యకు అందని ద్రాక్షలాగా ఉందని అన్నారు. జూనియర్ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు. సంక్షేమ హస్టళ్లలో సొంత భవనాలు లేక అద్దెభవనాల్లో ఉంటున్నాయని కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి అమలు చేసి ఉద్యోగ నోటిఫికేషన్‌లు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పెరుక వంశీ, బిందు, గీత, సాగరిక, శ్రీకాంత్, సాగర్, స్రవంతి, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించాలి



**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్యసమ్మయ్య నర్సంపేట డివిజన్లోని ప్రభుత్వ భూములను కాపాడాలని అర్హులైన పేద ప్రజలందరికి ఇంటి స్థలాలు కేటాయించాలని సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో సూపరిటెండెంట్‌కి డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో అనేకమంది పేదలు సొంత ఇంటి స్థలాలు లేక ఇల్లు నిర్మించుకోలేక అనేక అవస్థలు పడుతున్నారని భూములు కొనడానికి ఆర్థిక స్థోమత లేకుండా పేదలు నానా యాతన పడుతున్నారని భూములు కొనడానికి ఆర్థిక స్థోమత లేకుండా పేదలు నానా యాతన పడుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ఈ ప్రభుత్వం పేదల సమస్యలను పరిష్కరించాలని నిలువ నీడలేని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకుబ్, ములుగూరి శారద, పుచ్చకాయల నరసింహారెడ్డి, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ఉప్పరపల్లి విద్యార్థుల ప్రతిభ

**చెన్నారావుపేట, జనవరి 29, ప్రభాతవార్త**



సైన్స్ చెకుముకి టాలెంట్, స్పెల్ విజార్డ్ పోటీలలో మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.జయ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి సైన్స్ పోటీలలో మండల స్థాయి ప్రథమ స్థానాన్ని, ఎల్టా వారు నిర్వహించిన ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్ పోటీలలో కూడా ప్రథమ స్థానాన్ని పొందారు. ఈ పోటీల్లో చెకలపల్లి సిద్ధార్థ, కళ్లెపు సాత్విక్, రెడ్డబోయిన నాగరాజు, ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్ పోటీల్లో కల్లెపు శ్రీజలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చక వారిని పాఠశాల ఉపాధ్యాయుల బృందం వారిని అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శేఖర్, సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, సిహెచ్ మాధవి, ఉదయ్‌కుమార్, కే.మాధవి, జి.సురేందర్, టి.మురళి, పిఈటి బి.రవీందర్, ఓ కృష్ణ, కే.మోహన్‌రావులు ఉన్నారు.

# నర్సంపేట వార్త

## ఉత్తమ అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శి స్రవంతికి సన్మానం



**దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త**

మండలంలోని చాపలబండ గ్రామంలో స్రవంతి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంగా జనవరి 26న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు అందుకున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడెల్లి రజిత ఉమేష్‌రెడ్డి, ఎంపిటిసి పిండి కుమారస్వామి, సూపరిడెంట్ రవికుమార్, ఎంపివో శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాచినపల్లి సొసైటి నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

**దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త**



దుగ్గొండి మండలం నాచినపల్లి సొసైటిలో సంఘం అధ్యక్షులు సీఈవో నిధులు దుర్వినియోగం జరిగాయని సొసైటి ఉపాధ్యక్షులు ధర్మారెడ్డి, డైరెక్టర్లు జిల్లా కలెక్టర్‌కు, డీసీఈవోకు ఫిర్యాదు సోమవారం చేశారు. సొసైటిలో 9లక్షల రూపాయల గోదాము నిర్మాణ పనులు చేపట్టకుండానే తీసుకున్నారని వారు ఆరోపించారు. మరో నాలుగు లక్షల రూపాయలు ఎలాంటి పనులు చేయకుండానే బిల్లులు తీసుకున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నరహరి సునిత, నరహరి భాస్కర్‌రెడ్డి, కోమండ్ల సూరయ్య, అజ్మీర సాంబయ్య, నల్ల శ్యామ్‌సుందర్‌రెడ్డి, మేర్గు రాజు, ప్రభాకర్, సంజీవరావు, సదానందం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నల్లబెల్లి, జనవరి 29, ప్రభాతవార్త**

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రస్తుత పిఏసిఎస్ డైరెక్టర్ చెన్నమల్ల నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ముందుగా నర్సయ్య మృతదేహంపై పూలమాలవేసి నివాళ్లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇంచార్జి ఇంగ్లీష్ శివాజీ, గందె శ్రీనివాస్‌గుప్తా, స్థానిక నాయకులు కారుకూరి శ్రీనివాస్, మోర్తాల రామారావు, ఒడెల రవి, వక్కల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## 3న జిల్లా స్థాయి టాలెంట్ టెస్టు

భూపాలపల్లి రూరల్, జనవరి 29 (ప్రభాతవార్త):
సోషల్ ఫోరం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న 10వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాల్లోని అన్ని యాజమాన్యాలకు సంబంధించిన పాఠశాలల్లోని విద్యార్థులు ఇద్దరేసి చొప్పునా పాల్గొనాలని కోరారు. వివరాలకు సోషల్ ఫోరమ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంధన్, సురేష్ తదితరులను సంప్రదించాలన్నారు.

## జిల్లాస్థాయి ప్రతిభ పరీక్షలకు ఎంపికైన విద్యార్థి అఖిల్ తేజ

తరిగొప్పుల, జనవరి 29 (ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు సోమవారం ఇంగ్లీస్ స్పెల్ విజర్డ్ మండలస్థాయి పోటీ పరీక్షలు నిర్వహించారు. మండలస్థాయి ప్రథమస్థానంలో తరిగొప్పుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఆలేటి అఖిల్ తేజ నిలిచి జిల్లాస్థాయిలో జరిగే ప్రతిభ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాంకార్ రామచందర్ తెలిపారు. కార్యక్రమంలో ఆవుల అమర్నాథ్, కృష్ణ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించి ఆర్థికసాయం అందచేత

దేవరుప్పుల, జనవరి 29 (ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం మన్‌పహాడ్ గ్రామానికిచెందిన నాంచారి సోమయ్య రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స తీసుకుని అనంతరం సొంత గ్రామం మన్‌పహాడ్ గ్రామానికి రాగా, విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి గౌడ్ బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. మన్‌పహాడ్ గ్రామశాఖ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జోగు యాకన్న, మాజీ సర్పంచ్ పాలెపెల్లి శ్రీను, సీతా మల్లయ్య, జోగు మల్లయ్య,జోగు ఉప్పన్న, దావుల యాకన్న, కదారి శేఖర్, జోగు సోమయ్య, చింతకింది కొండయ్య, చింతకింది యాదగిరి పాల్గొన్నారు.

## అమ్మచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ

పాలకుర్తి, జనవరి 29 (ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన కమ్మగాని సోమక్క అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అమ్మ చారిటబుల్ ట్రస్టు చైరనమన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జడి హరిష్ అందచేశారు. ఈకార్యక్రమానికి సహకరించిన బత్తిని దేవేందర్‌కు ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మృతురాలు కుటుంబ సభ్యులు, ట్రస్టు ప్రతినిధులు బత్తిని మల్లేశ్, ఏనుగుతల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్‌షాపుల యజమానుల మండల కమిటి ఎన్నిక

మొగుళ్ళపల్లి,జనవరి29,(ప్రభాతవార్త :



ఫర్టిలైజర్స్ షాపుల యాజమానుల సంఘం మండల అద్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన ఏలేటి ప్రభురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం మండల కేంద్రంలో అసోసియేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడుగా పేర్వాల శ్రీనివాస్,లాండిగా శ్రీదర్,ప్రదాన కార్యదర్శిగా లింగంపల్లి తిరుపతి,కోశాదికారిగా జీవన్,ప్రచార కార్యదర్శిగా దార్ల శివాజీ లు ఎన్నికయ్యారు.ఈ సమావేంలో ఫర్టిలైజర్స్ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ టీకాలు

మొగుళ్ళపల్లి,జనవరి29,(ప్రభాతవార్త :
నేడు మండల కేంద్రంలో గల పశువైద్యశాలలో పెంపుడు జంతువులకు ఉచితంగా యాంటి రేబిస్ టీకాలు వేయనున్నట్టు పశువైద్యాదికారి డా.శ్రీరామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జంతు సంరక్షణ వారోత్స వాలలో భాగంగా టీకాలు వేయడం జరుగుతుందని, పెంపుడు జంతువులు అనారోగ్యం బారిన పడకుండా తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు.

## గృహ నిర్మాణ పర్మీషన్‌కై డబ్బులు డిమాండ్..!

**- కులంపేరుతో హేళన చేస్తూ ఆఫీస్‌లోకి రావద్దంటున్న పంచాయతీ కార్యదర్శి..!!**

**- ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు బాధితుడు శ్రవణ్ వినతి**

కలెక్టరేట్ (ములుగు), జనవరి 29 (ప్రభాతవార్త :



గృహ నిర్మాణానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా లంచం డిమాండ్ చేస్తున్నారని బాధితుడు సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు అందించా రు. సోమవారం రోజున కలెక్టర్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామానికిచెందిన కందికొండ శ్రవణ్ అనే వ్యక్తి తొగరు సమ్మయ్య అనువద్ద దుగ్గొండి మండలం పోలీస్‌స్టేషన్ సమీపంలోని రిజిస్ట్రేషన్ దస్తావేజు నెం.3355/2018లో గల 520గజాల భూమి కొనుగోలు చేశాడు. మరుసటి రోజు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఆ స్థలంలో గృహనిర్మాణం కోసం పర్మీషన్‌కు దరఖాస్తు చేసుకోగా అందుకు పర్మిషన్‌కోసమై దుగ్గొండి గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోగా పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ పంచాయతీ కారోబార్ పోలోజు రాంబాబు ఇద్దరు కుమ్మక్కై రూ.8లక్షలు లంచం ఇస్తే గృహ నిర్మాణానికి అనుమతి ఇస్తామని డిమాండ్ చేశారని ఆరోపించారు. లంచం అడిగినందుకు నిరాకరించడంతో తనపై కక్షసాధింపు చర్యలు చేపడుతు కులం, మతం పేరుతో దూషిస్తూ నువ్వు హిందువు బొట్టుపెట్టుకుని ఆఫీసుకు రాకూడని, బయటకు వెళ్లమని హెచ్చరించడం జరిగిందని, అందుకు నాలుగు నెలల నుంచి ఆఫీస్ చుట్టు తిరుగుతున్నానని, సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశానని, అయినాకూడా ఎలాంటి న్యాయం జరగక జిల్లా కలెక్టర్‌ను ప్రజావాణి ద్వారా కలిసి వినతిపత్రం అందించడం జరిగిందని బాధితుడు కందికొండ శ్రవణ్ వినతిపత్రం జిల్లా అదనపు కలెక్టర్‌కు గృహనిర్మాణంకోసం పర్మీషన్ ఇప్పించాలని వేడుకున్నారు. అదేవిధంగా లంచం అడిగిన పంచాయతీ కార్యదర్శిపై చట్టపరమైనచర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఒకపంచాయతీ కార్యదర్శిగా ఉండి మతంపేరుతో దూషించే వారిని ఉద్యోగం నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణిలోని వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే**

కలెక్టరేట్ (ములుగు), జనవరి 29 (ప్రభాతవార్త :



ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరితగతిన వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే, ఆర్డీవో వాసచంద్ర, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్‌డీవో పీడీ సంపత్‌రావు, జడ్పీ సీఈవో రాంరెడ్డిలతో కలిసి ప్రజల వద్దనుంచి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈప్రజావాణిలో 21శాఖలకు సంబంధించి మొత్తం 103దరఖాస్తులు రాగా రెవెన్యూ 47, జీడబ్ల్యుయంసి నుంచి 13 వినతులు రావడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అదేతరహాలో హైదరాబాద్ ప్రజాదర్బార్‌లో రెండు విడతలుగా నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాకు సంబంధించి 225దరఖాస్తులు వచ్చాయని, వాటిని సత్వర పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖలకు పంపించడం జరిగిందని తెలిపారు. ఆ వినతులలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## నేడు కేయూ కెమిస్ట్రీ విభాగంలో ప్రాంగణ నియామకాలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 29 (ప్రభాతవార్త :
హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించబడుతున్న 'లురస్ ల్యాబ్స్'లో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో పనిచేయడానికి రీసెర్చ్ అనలిస్ట్ లను ఎంపిక చేయడానికి ప్రాంగణ నియామకాలు జనవరి 30వ తేదీ ఉదయం 9.30గంటల నుంచి విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ విభాగ సెమినార్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు విభాగ అధిపతి ఆచార్య టి.సవితాజ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24విద్యాసంవత్సరాలలో ఎంఎస్సీ పూర్తిచేసిన చేయబోతున్న అదేవిధంగా ఎంఫార్మసీ అభ్యర్థులు అర్హులని, ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ కేంద్రంగా పనిచేయాల్సి ఉంటుందని, వీరికి వార్షిక వేతనం 2లక్షల 50వేలు ఉంటుందని ఆమె తెలిపారు. అభ్యర్థులు బయోడేటా, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో అకాడమీ ధ్రువపత్రాలతో సంబంధిత కళాశాల గుర్తింపు కార్డుతో హాజరు కావాలని, ఏమైనా సందేహాలు ఉంటే ప్లేస్‌మెంట్‌సెల్ బి.కిరణ్‌కుమార్, వి.రమణబాబును సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసిన విద్యార్థి జనసమితి స్టేట్ సెక్రటరీ

కలెక్టరేట్ (ములుగు), జనవరి 29 (ప్రభాతవార్త :
నూతనంగా గవర్నర్ కోటలో ఎన్నికైన తెలంగాణ ఉద్యమ రథసారధి జనసమితి పార్టీ అధినేత ప్రొ.కోదండరాంను విద్యార్థి జన సమితి స్టేట్ సెక్రటరీ కేశపాక తరుణ్ కోదండరామ్ నివాసం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# భీమా చేయండి-ధీమాగా ఉండండి

## -జీవితభీమా సంస్థలో అరగంటలో డెత్‌క్లైమ్ చెక్కు మంజూరి -సినియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి29,ప్రభాతవార్త

జీవిత భీమా చేసి ధీమాగా ఉండాలని మహబూబాబాద్ జీవితభీమా సంస్థ కార్యాలయ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఇటీవల జీవితభీమా పాలసి తీసుకున్న వ్యక్తి మరణించగా సోమవారం మహబూబాబాద్ జీవితభీమా సంస్థ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ధరఖాస్తు చేసుకున్న నామినికి అరగంటలోనే చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెత్‌క్లైమ్‌ల పరిష్కారంలో దేశంలోనే జీవితభీమా సంస్థ మొదటిస్థానంలో ఉందన్నారు. ఎల్.ఐ.సికి ధీటుగా అనేక ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని ఎన్ని సంస్థలు వచ్చిన ఎల్.ఐ.సి సంస్థ చెక్కుచెదరలేదన్నారు. కొన్నిసంస్థలు డెత్‌క్లైమ్ వస్తే వాటిని ఎలా తిరస్కరించాలనే అనేక రకాల కారణాలు చెప్పి వాటిని తిరస్కరించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. జీవితభీమాలో పెట్టిన ప్రతి రూపాయకు జవాబుదారిగా సంస్థ పనిచేస్తుందని వారి సొమ్ముకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తుందన్నారు. పాలసీదారుడు డబ్బులు కట్టి మరిచిపోయానా పాలసి గడువు పూర్తి అయిన తర్వాత అట్టి సొమ్మును వారి ఇంటికి పంపించడం జరుగుతుందన్నారు. ఇలాంటి నమ్మకమైన సంస్థలో ప్రతి ఒక్కరు పెట్టుబడి పెట్టి నిశ్చితంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎజెంట్ బెల్లంకొండ శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాల నుండి పాలసీలు చేస్తూ వారికి అండగా ఉంటూ ఏ అవసరం వచ్చినా నేనున్నాను అంటూ పాలసీదారులకు నమ్మకం కలిగిస్తూ వారి కుటుంబాలకు జీవితభీమా తరుపున భరోస కల్పిస్తున్నాడన్నారు. డెత్ క్లైమ్ మంజూరిలో సహకరించిన పిఎస్ ఎవో పులి హన్మంతు, హెచ్‌జిఎ మంగ్యలను ప్రత్యేక అభినందించారు. అనంతరం డెత్‌క్లైమ్ బాధితురాలు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బులు అడిగితేనే అనేక రకాల పత్రాలు తీసుకరావాలని తీవ్ర ఇబ్బందులకు గురిచేసే ఈ రోజుల్లో డెత్‌క్లైబ్ ధరఖాస్తు ఫారం ఇచ్చిన అరగంటలోనే చెక్కును అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. మా ఎజెంట్ బెల్లంకొండ శ్రీనివాస్ పాలసీ తీసుకున్న రోజు నుండి ప్రతి యెటా క్రమం తప్పకుండా పదెపదె మీ పాలసీ గడువు వచ్చింది డబ్బులు చెల్లించాలని ఇంటికి వచ్చి చెప్పేవారని వారి చెప్పినట్లు మేము చేయడం ద్వారా ఈ రోజు మా కుటుంబానికి జీవితభీమా సంస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని సంస్థకు, ఎజెంట్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

### ఆంగ్లభాషతోనే ఉజ్వల భవిష్యత్తు

మరిపెడ,జనవరి29,ప్రభాతవార్త




నేటి ప్రపంచంలో విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్లభాషతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మరిపెడ ఎంపిడివో ధన్‌సింగ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో మండలస్థాయి స్పెల్ విజార్డ్ ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ జిల్లా ఎల్టా జనరల్ సెక్రటరీ భయ్యాగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో జరిగింది. పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్టా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థులు ఆంగ్లభాష ఉన్నతికి ఎంతో కృషిచేస్తున్నారని అన్నారు. ఈ రోజుల్లో ఇంగ్లీష్ యొక్క ప్రాధాన్యత ఎంతో ఉందని అలాంటి ఇంగ్లీష్ సబ్జెక్టును ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పెంపొందించడం కోసం కృషిచేస్తున్న ఎల్టా కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఆంగ్లం అభివృద్ధి చేసుకున్నట్లైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే అన్ని పోటీ పరీక్షల్లో విజయం సాదించి ఉన్నతస్థాయికి చేరుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం రామచంద్రు, మంగు, ఎల్టా జిల్లా జాయింట్ సెక్రటరీ భూమా వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ మంగు, గైడ్ టీచర్‌లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### నిరంతర ఉద్యమకారుడు నరసింహారావు సేవలు మరువలేనివి



గార్ల, జనవరి29 ప్రభాతవార్త:

ప్రజల మద్యనే ఉంటు బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన ఉద్యమకారులు తాళ్ళూరి నరసింహారావు సేవలు మరువ లేనవని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా కమిటి సభ్యులు బొమ్మన అశోక్‌కుమార్, భూక్య హరినాయక్ అన్నారు. నరసింహారావు 10వ వర్థంతి సందర్బంగా సోమవారం మండల పరిధి బుద్దారం ఛౌరస్తాలో తాళ్ళూరి నర్సయ్య, వాంకుడోత్ బాణ్యాల వర్ధంతిని పార్టి ఆద్వర్యంలో స్థూపంవద్ద పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు గ్రామాలలో నీటి, భూసమస్యలపై పోరాటాలు సాగించి దళజతులు, గిరిజనులకు భూపట్టాలను సాధించి పెట్టారన్నారు. నైజాం నవాబు కాలంలో బుద్దారం గ్రామం కమ్యూనిస్టుల కేంద్రంగా ఉండేదని, బుద్దారం గ్రామానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. నర్సయ్య ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాగం లోకేశ్వరావు అద్యక్షతన నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మండల నాయకులు కందునూరి ఈశ్వరలింగం, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, వీరస్వామి, ఇమ్మడి గోవిందు, నాగమణి, మోహన్, రాము, బాజీ, మల్లయ్య, మౌలానా, లక్ష్మయ్య, నాగరాజు, సింగం వెంకటేశ్వర్లు, నంద్యా, వి.కొండయ్య, మాళోత్ శాంతికుమార్, వెంకటమ్మ, వీరభద్రం, ప్రవీణ్, సర్వర్, సత్యం, వీరన్న, అనుబంధ సంఘాలు, సానుభూతిపరులు, తదితరులున్నారు.

### సమ్మెతో బిజెపికి బుద్ది చెప్పాలి




కురవి,జనవరి29,ప్రభాతవార్త

కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం గుగులోతు సరోజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అనేక త్యాగాలతో పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటిస్థానంలో నాలుగు లెబర్‌కోడ్‌లను తెచ్చిందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ సోతుగంటి మల్లయ్య, గోనేల గోపయ్య, గుండోజు ఉపేంద్రాచారి, మల్లయ్య, లింగన్న, మహేష్, శారధ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

### విద్యావైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

గార్ల, జనవరి29 ప్రభాతవార్త:

ఫిబ్రవరి 11, 12వ తేదిలలో ఖమ్మం పట్టణ కేంద్రంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహసభలను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ మండల బాధ్యులు గుగులోత్ బాలాజీ, శీలంశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్య వైజ్ఞానిక మహసభల గోడపత్రికను సంఘం సభ్యులు, ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కోటేశ్వరీ, సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, వజ్రం నాగేశ్వరరావు, లక్ష్మీదేవి, అనురాధ, రుక్కి, శ్రీనివాస్, తులసిదాస్, చంద్రసింగ్, రామ్‌కుమారి, సోనియా, అలివేలు, రజిని, తదితరులున్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

### కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

మరిపెడ,జనవరి29,ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని డివైడర్ మద్యలో ఏర్పాటు చేసిన కో నో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని సిపియం మండల కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కోనో కార్పస్ చెట్ల వలన మానవాళికి ప్రమాధం పొంచి ఉందని సామాజిక మాద్యమాల్లో ప్రచారం జరుగుతున్నా అధికారులు తమకేవి పట్టనట్లు ఉండడం సరికాదన్నారు. ఆ చెట్ల పూతతో శ్వాసకోశ, గుండెజబ్బు, ఉబసం ఉన్న వారికి ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల సుప్రింకోర్టు వాటిని నివారించాలని ప్రత్యేక ప్రకటన చేసినప్పటికీ ఆ చెట్లను పెంచుతూ లక్షల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే అట్టి చెట్లను తొలగించి ప్రత్యమ్నాయంగా పూలమొక్కలను ఏర్పాటు చేయాలన్నారు.

### మానుకోట పార్లమెంట్ టికెట్ ఇవ్వాలి

కురవి,జనవరి29,ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ నాకే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఆదివాసి ఉపాధ్యక్షుడు మాలోతు నెహ్రూనాయక్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం సంబందిత ధరఖాస్తును జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీ కోసం ఆహర్నిశలు కృషిచేశానని అన్నారు. పార్టీ టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈయన వెంట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి ఉన్నారు.

### ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడతున్న బిజెపికి బుద్దిచెప్పాలి



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి29,ప్రభాతవార్త

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని రానున్న రోజుల్లో బిజెపికి తగిన బుద్ది చెప్పాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిందని ఇంతవరకు రైతాంగ, కార్మికవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ప్రపంచంలోని 125దేశాల్లో ఆకలితో అలమటిస్తున్న దేశాల్లో 111వ స్థానంలో ఉందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని వాటాలుగా అమ్ముతున్నారని అన్నారు. తదితర సమస్యలపై ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెలో కార్మికులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శ్యామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమ్మెట రాజమౌళి, విక్రమ్, నాయకులు ఆజాద్, నక్క వెంకన్న, మధు, నరేష్ పాల్గొన్నారు.

# దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

<u>పెద్దవంగర,జనవరి29,ప్రభాతవార్త</u>

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటిల్లో ఇప్పటికే రెండు గ్యారెంటిలను అమలు పరిచామని మిగిలిన గ్యారెంటిలను కూడా త్వరలోనే అమలవుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా తనను కలువొచ్చని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, తహశీల్దారు మహేందర్, ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిపి రాజేశ్వరి, ఎంపిటిసి ఝాన్సీ రవి, ఉపసర్పంచ్ ఎం.శ్రీనివాస్, శివరాత్రి మురళి, రామ్మూర్తి, వెంకన్న, రవి, ఉపేందర్, యాకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు :

పాలకుర్తి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొంది మొదటి సారిగా వడ్డెకొత్తపల్లి గ్రామానికి వచ్చిన సందర్భం గా యశస్విని రెడ్డిని, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిని గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున ఘనంగా శాలు వాతో సత్కరించారు. సన్మానించిన వారిలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్, సీనియర్ నాయకులు బండారు వెంకన్న,దంతాలపల్లి రవి, జాటోతు వెంకన్న, పల్లపు శ్రీనివాస్, మాలే మోహన్‌రావు, బాషబోయిన యాకన్న, ముత్తినేని సోమేశ్వర్‌రావు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## తొర్రూరు వార్త

## పార్లమెంట్ టికెట్‌ను పిడమర్తి రవికి కేటాయించాలి

<u>ఇనుగుర్తి, జనవరి 29, ప్రభాతవార్త</u>



కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ పార్లమెంట్ టికెట్‌ను పిడమర్తి రవికి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకలు,నెల్లికుదురు వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....వరంగల్ ఎంపి స్థానం ఎస్సి రిజర్వుడు ఐనందును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉద్యమకారుడు, మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మెన్ పిడమర్తి రవికి వరంగల్ పార్లమెంట్ టికెట్ కెటాయిస్తే ఉద్యమకారులంతతా ఏకమై,బారీ మెజారిటీతో గెలిపించుకొవడానికి సిద్దంగా ఉన్నారన్నారు.ఇటీవల ఉద్యమకారుడు పిడమర్తి రవిని తాను కలుసుకుని పలు విషయాలు చర్చించి పుష్పగుచ్చాన్ని అందచేసి,శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.

## పంచాయతీ పాలకులకు విడ్కోలు

<u>ఇనుగుర్తి, జనవరి 29, ప్రభాతవార్త</u>



గ్రామపంచాయతీ పాలకవర్గం పదవికాలం జనవరి 29తో ముగియడంతో మండల కేంద్రంతోపాటు మండలంలోని చిన్ననాగారం, చిన్నముప్పారం, కోమటిపల్లి,అయ్యగారి పల్లి గ్రామాలతోపాటు పలు గ్రామపంచాయతీలలో సోమవారం అయా గ్రామాల్లో పాలకవర్గాలకు శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,గ్రామ ప్రజలు,జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా కమిషనర్‌కు మాజీ కార్పొరేటర్ వినతి

<u>పోచమ్మ మైదాన్, జనవరి 29 ప్రభాతవార్త</u>

బల్దియా కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 23వ డివిజన్ కొత్తవాడ ఆటోనగర్ వెళ్లే మెయిన్ రోడ్డు పనులు అలాగే తుమ్మలకుంట జెండా గద్దె వద్ద అసంపూర్తిగా మిగిలి పోయిన సిసిరోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రజావాణిలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాకు 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు. ఇందుకు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా సానుకూలంగా స్పదించి త్వరలో మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.



## సిఐటియు టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్**

<u>పోచమ్మమైదాన్, జనవరి 29 ప్రభాతవార్త</u>



తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) వారు ముద్రించిన 2024 నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను నగర పాలక సంస్థ సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జన్ను ప్రకాశ్, నాయకులు కొడకండ్ల సుమన్, ఎన్.శ్రవణ్, పి.వినయ్, కొమ్ము దాసు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి దాతృత్వం

**బడిమీద ప్రేమతో రూ.80 వేల**

**సైన్సుకిట్ బహుకరణ**

**ఆనందం వ్యక్తం చేస్తున్న**

**పాఠశాల బృందం,విద్యార్థులు**

<u>నెల్లికుదురు, జనవరి 29, ప్రభాతవార్త</u>

మండలంలోని మునిగలవీడు జడ్పిఎస్ఎస్ పాఠశాలలో 2007 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థి బైస రఘువీర్ తండ్రి బైస ఎల్లయ్య ప్రస్తుతం టిఎస్ జెన్‌కో పాల్వంచలో ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు.తనకు విద్యా బుద్దులు నేర్పి విద్యుత్ విభాగంలో ఉన్నత స్థానం ఏఈగా తయారుకావడానికి పునాదులు వేసిన తన మాతృ పాఠశాలలను మరిచిపొవద్దనుకున్నారు ఆయన,ఈ క్రమంలో పాఠశాలలో చదువుకునే విద్యార్థులు చదువులోనే రాణించేందుకు తనవంతు సహాయంగా చిరకాలం జ్ఞాపం ఉండటమే కాకుండా,భవిష్యత్‌లో తాను బహుకరించిన వస్తువు ద్వార విద్యార్థులకు జ్ఞానం అందించే విదంగా ఉండాలను కున్న అలోచనతో తన కుటుంబ సభ్యులతో సహా పూర్వ పాఠశాలకు మునిగలవీడుకు సోమవారం వచ్చి,సమయాన్ని వేచ్చించి రూ.80వేల విలువైన సైన్సు కిట్‌ను పాఠశాల హెచ్ఎంకు అందచేశారు.తాను బహుకరించిన సైన్సు కిట్‌లో మానవుని అస్థిపంజర వ్యవస్థ,రక్త ప్రసరణ వ్యవస్థ, మానవ అవయవ నిర్మాణ వ్యవస్థ, మానవుని శ్వాస వ్యవస్థ,మానవ స్త్రీ,పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థలు, అర్ఎన్ఎ, డిఎన్ఏ మోడల్‌లకు సంబందించిన నమూనాలతో కూడిన విద్యార్థులకు ఉపయోగపడే కిట్‌లను అందచేయాలనే అలోచన రావడం,అనుకన్నదే తడవుగా పాఠశాలకు అందచేయడం పట్ల గ్రామప్రజలు,పాఠశాల బృందం అభినందిచడంతోపాటు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## తల్లడిల్లుతున్న తల్లితండ్రులు

**ఊరు బైటే వృద్ద దంపతుల జీవనం**

**తల్లితండ్రులను పట్టించుకోని కుమారుల వైనం**

<u>ఇనుగుర్తి, జనవరి 29, ప్రభాతవార్త</u>



నవమా సాలు కనిపెంచి, తన పిల్లలను పెద్దవారిని చేసి, పెండ్లిళ్ళు చేసి,ఆస్తులు పంచి ఇచ్చినా కనీస మాతృ ప్రేమ లేకుండా తల్లితండ్రులను ఊరు బైట ఉంచే పరిస్థితి తెచ్చిన కుమారులకు సంబంధించిన ధీనగాద ఇటీవల మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో చోటుచేసుకుంది. అ..వృద్ద దంపతులు తెలిపిన వివరాల్లోకి వెళితే....గత 2 సంవత్సరాలుగా పొలం వద్దే చిన్న గుడిసే వేసుకుని చలికి,ఎండకు తల్లడిస్తున్న గుండా వెంకన్న,సాలమ్మలకు ముగ్గురు కుమారులు ఉన్నారు. తల్లితండ్రులను ఉన్న అస్తినంతా తన కుమారులు పేరుమీద పట్టాచేసుకున్నారు.ఈ క్రమంలో తన చేతుల్లో ఏమి లేకపోవడంతో కుమారుడు పట్టించుకోకపోవడంతో పొలం వద్దనే కాలం వెల్లబుచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తనను తన కుమారులు పట్టించుకోవడం లేదని గతంలో ఎన్నో సార్లు గ్రామ పెద్దమనుష్యులతో చెప్పుకుని పంచాయతీ పెట్టించినా, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఏ మాత్రం ప్రయోజనం లేదన్నారు.ఇప్పటికైనా దయా హృదయులైన అధికారులు,గ్రామ పెద్దలు స్పందించి తమకు ఉండటానికి నీడ కల్పించి ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

# పోటాపోటీగా జెఎఫ్ఓఎ జిల్లా ఎన్నికలు

### అధ్యక్ష, కార్యదర్శులుగా సాంబు, విక్రమ్



**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త**

తెలంగాణ జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ (జెఎఫ్ఓఎ) మహబూబాబాద్ జిల్లా కమిటీ ఎన్నికలు పోటాపోటీగా జరిగాయి. గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియలో అధ్యక్ష పదవికి ముగ్గురి మధ్యన పోటీ రావడంతో సీక్రెట్ ఓటింగ్ ద్వారా ఎన్నిక నిర్వహించారు. మూడేళ్లకోసారి జరిగే ఈ ఎన్నికల ప్రక్రియను దాదాపుగా గూడూరు రేంజ్ కేంద్రంలోనే నిర్వహిస్తు వస్తున్నారు. ఇదే క్రమంలో గత కమిటీ గడువు పూర్తయిన నేపథ్యంలో తిరిగి ఈనెల 28న గూడూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. కమిటీ ఏర్పాటులో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో కొన్ని పదవులకు పోటీ ఏర్పడింది. దీంతో బ్యాలట్ ఓటింగ్ చేపట్టడంతో ఈ ప్రక్రియ ఆ రోజు రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. ఈ ఎన్నికల్లో జెఎఫ్ఓఎ జిల్లా అధ్యక్షుడిగా మహబూబాబాద్ రెంజ్‌కు చెందిన డిఆర్‌ఓ బానోతు సాంబు ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా కొత్తగూడ రెంజ్‌కు చెందిన ఎఫ్‌బిఓ విక్రమ్‌కుమార్ ఎన్నికయ్యారు. అదే విధంగా ఉపాధ్యక్షుడిగా పులి విష్ణువర్ధన్ (ఎఫ్‌బిఓ గంగారం రెంజ్), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రమేష్ (డిఆర్‌ఓ బయ్యారం రెంజ్), సంయుక్త కార్యదర్శిగా కవిత (ఎఫ్‌బిఓ గూడూరు రెంజ్), కోషాధికారిగా బూర్క సత్యం (ఎఫ్‌బిఓ గంగారం రెంజ్) ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా చక్రవర్తి, జవహర్, మురళి, శ్రీనివాస్, కోటేశ్వర్, సమ్మయ్యలు వ్యవహరించారు. కాగా నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులను సంఘ సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# భాషా సామర్థ్యాలు పెంచుకోవాలి



**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త**

విద్యార్థులు తరగతి గదుల్లోనే భాషా సామర్థ్యాలు పెంచుకోవాలని మండల నోడల్ హెచ్ఎం చీర భిక్షపతి అన్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఇఎల్‌టిఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ విజార్డ్ కార్యక్రమం సందర్భంగా గూడూరు బాలుర హైస్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంగ్లభాషపై పట్టు సాధించడానికి స్పెల్ విజార్డ్ లాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తరగతి గదుల్లోనే విద్యార్థులు ఉపాధ్యాయుల ద్వారా ఆంగ్ల భాషను సులభంగా నేర్చుకునే ప్రయత్నం చేయాలన్నారు. స్పెల్ విజార్డ్ పోటీల్లో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా స్పెల్లింగ్ టెస్టులో దారావత్ దేవేందర్ (గూడూరు బాలుర హైస్కూల్) ప్రథమ బహుమతి సాధించగా డ్రామాలో అయోధ్యాపురం హైస్కూల్‌కు చెందిన జి నవ్యశ్రీ, ఝాన్సీ, స్పందన, అనిల్, చరణ్‌తేజ్ గ్రూపుకు ప్రథమ బహుమతి లభించిందని నిర్వాహకులు తెలిపారు. వీరు ఫిబ్రవరి 13న జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. న్యాయనిర్ణేతలుగా ఇ సునిత, హరిశంకర్, జి శ్రీనివాస్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఇఎల్‌టిఎ మండల కన్వీనర్ అనిత, ఉపాధ్యాయులు శరత్‌బాబు, లక్షపతి, శ్రీనివాస్, శ్రీలత పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని ఒకరికి గాయాలు



**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త**

వేగంగా వెళుతున్న టిప్పర్ వెనుకవైపు నుండి ఢీకొట్టగా ద్విచక్రవాహనంపై వెళుతున్న ఒకరికి గాయాలైన సంఘటన గూడూరు మండలంలోని బొల్లెపెల్లి గ్రామా శివారులో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గూడూరు యూనియన్‌బ్యాంక్‌లో క్యాషియర్‌గా విధులు నిర్వహిస్తున్న బానోతు రవి రోజు లాగే సోమవారం సాయంత్రం తన విధులు ముగించుకొని ద్విచక్రవాహనంపై కేసముద్రం బయలు దేరాడు. మార్గమధ్యంలోని బొల్లెపెల్లి ఎస్సీ కాలనీ సమీపంలో వెనకనుండి వేగంగా వచ్చిన టిప్పర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో రవి కిందపడిపోయాడు. ఈ సంఘటనలో రవికి తీవ్రగాయాలు కాగా వెంటనే అతడిని 108లో గూడూరు సిహెచ్‌సికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. ప్రమాదంలో రవికి కాలు విరిగినట్లుగా వైద్యులు గుర్తించగా మెరుగైన వైద్యం కోసం అదేరోజు రాత్రి వరంగల్‌కు తరలించారు. ఇదిలా ఉండగా ప్రమాదానికి కారణమైన టిప్పర్‌ను డ్రైవర్ ఆపకుండా తీసుకువెళుతుండడంతో బొల్లెపెల్లి బంచరాయితండా సమీపంలో అక్కడి యువకులు రోడ్డుపై ట్రాక్టర్‌ను అడ్డం పెట్టి ఆపారు. టిప్పర్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. టిప్పర్ నెల్లికుదురు ప్రాంతానికి చెందినదిగా గుర్తించినట్లు తెలిసింది.

# వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం

***మోతె,29జనవరి, ప్రభాతవార్త:***

గ్రామీణ కృషి అనుభవం కార్యక్రమంలో భాగంగా లయోలా అకాడమి సికింద్రాబాద్‌కి చెందిన బిఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ విధానాలు , స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త పాల్గొపరిశీలించారు. ఈ ప్రక్రియలో వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి గ్రామ పటం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వెన్ దయాగ్రామ్‌పై చార్ట్‌ను చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి, గ్రామంలో రైతుల వర్గీకరణ, జనాభా, భౌగోళిక ప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడపీడల నివారణకు ఆచరిస్తున్న విధానాల అంశాలపై చార్టులో చిత్రీకరించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఏ.కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి వి.మౌనిక, లయోలా అకాడమి వ్యవసాయ విద్యార్థినిలు పి.నేహ బట్టు, ఎస్.నేహారెడినడ, ఆర్.హిమబిందు, కె.సుప్రియ, కె.మంజూష, టి.హర్షిత, ఎం.లాస్యప్రియ, రైతులు కట్టా వెంకటోరెడ్డి, ఎస్.మల్లారెడ్డి, ఎస్ ప్రభాకర్‌రెడ్డి, బొడ్డు సాలయ్య, ఉపేందర్‌రెడ్డి, గొల్లగోపుల నారాయణ, ఎ.సుధాకర్‌రెడ్డి, రామాంజనేయులు, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు బోజనం ప్లేట్స్ అందజేత



**కేసముద్రంరూరల్, జనవరి 29, ప్రభాతవార్త**

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని అన్నారం, ధర్మారం తండా, తాళ్లపూసపల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు భోజనం ప్లేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మాధవపెద్ది వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ నిర్వహిస్తున్న సేవాకార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ప్లేట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయా పాఠశాలల ఉపాద్యాయులు లయన్స్‌క్లబ్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమాండ్ల వెంకటేశ్వర్లు, ఉపాద్యాయులు శ్రీధర్, అబ్దుల్‌సత్తార్, వెంకటేశ్వర్లు, సూర్యప్రకాష్, సత్యనారాయణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ ఎటాక్‌తో కరెంటు లైన్ మెన్ మృతి

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**



ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామానికి చెందిన కరెంట్ హెల్పర్ ప్రదీప్(38) హన్మకొండలోని తన నివాసంలో సోమవారం ఐదు గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి 2023లో హెల్పార్ ఉద్యోగం రావడంతో తన వృత్తిని ధర్మంగా చేసే వాడని దామెర గ్రామస్తులు తెలిపారు. ౹పదీప్‌కు ఆరు నెలల క్రితం వివాహం అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రదీప్ మృతి పట్ల కరెంట్ ఏఈలు, హెల్పర్లు, గ్రామస్తులు కన్నీరుగా వినిపించారు.

## విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

***పెన్‌పహాడ్,29జనవరి, ప్రభాతవార్త:***

విద్యార్థులు ఇంగ్లీషు భాషపై మంచి పట్టు సాధించాలని ఎంఈవో నకిరెకంటి రవి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇఎల్‌టిప స్పెల్ విజార్డ్ నాటక పోటీలు మండల స్థాయిలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను చేజిక్కించుకోవడానికి, ఇంగ్లీషు భాషలో ప్రావీణ్యం సాధించడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విభాగంలో డ్రామా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ , స్పెల్లింగ్ పోటీలలో చీదెళ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం పొంది, జిల్లా స్థాయికి ఎంపిక చేయబడ్డారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో బిసి గురుకుల పాఠశాల సింగారెడ్డి పాలెం విద్యార్థులు ప్రథమ స్థానం పొంది, జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు డి.కృష్ణప్రసాద్, ఈ.కరుణశ్రీ, షేక్ మహబూబ్ అలీ, మండల ఇతర ఉన్నత పాఠశాలల ఆంగ్ల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో**

మహబూబాబాద్,జనవరి29,(ప్రభాతవార్త)

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో అన్నారు. సోమవారం ఐడిఓసిలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మరిపెడ మండలం దంట్లకుంట తండాకు చెందిన హట్టి తన ఇంటి ముందు ఉన్న మురికి కాలువలోకి ఇతర ఇండ్ల నుండి వచ్చే మురుగునీరు చేరడంతో అట్టి నీరు ఇంటి పక్కన ఉన్న పోలాలకు కలుషితమైన నీరు చేరుతుందని అదేవిదంగా దోమలతో తీవ్ర ఇబ్బందులు పడు తున్నామని సమస్యను పరిష్క రించాలని కోరారు. చిన్నగూడూరు మండలానికి చెందిన కె.సంధ్య జిల్లా మెడికల్ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన వార్డు ఉమెన్ పోస్టుకు తనకు అన్ని అర్హతలు ఉన్నాయని తనను అట్టి ఉద్యోగానికి ఎంపిక చేసి న్యాయం చేయాలని కోరారు. మహబూ బాబాద్ మండలానికి చెందిన కొందరు రైతులు బ్యాంకుల ద్వారా తమ పోడు పట్టాలకు క్రాప్‌లోను ఇవ్వాలని కోరారు. మొత్తంగా ప్రజావాణిలో 73దరఖాస్తులు రాగా



వాటి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్‌లద్వారా ఓటుహక్కు వినియోగంపై అవగాహన

**-అవగాహన కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాట్‌ల వినియోగంపై విస్తృత ప్రచారం కల్పి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం, వీవీప్యాట్ అవగాహన కేంద్రాన్ని కలెక్టర్ శివలింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు హక్కు వినియో గించుకోవడం మన హక్కు



అని, ఈవీఎం యంత్రాలు, వీవీప్యాట్‌ల ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలనే దానిపై అవ గాహన కార్యక్రమాలు చేపట్టడంతోపాటు కలెక్టరేట్‌లో, ఆర్డీవో ఆఫీస్, స్టేషన్‌ఘన్‌పూర్ తహ సీల్దార్ ఆఫీస్‌లో, పాలకుర్తి తహసీల్దార్ కార్యా లయంలో ఈవీఎం, వీవీ ప్యాట్ అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేశామ న్నారు. రానున్న పార్ల మెంట్ ఎన్నికల నేప థ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా ప్రజలు ఈవీఎం, వీవీప్యాట్‌ల ద్వారా ఓటు వేసే విధానం పైన పూర్తి అవ గాహన పెంపొంది ంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు రోహిత్‌సింగ్, పింకేశ్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్ పాల్గొన్నారు.

# కొండాయి ఆలయాల ప్రగతి పనులు

**-కలెక్టర్ దృష్టికి తెచ్చిన సమ్మక్క గోవిందరాజు పూజారులు**

**-పనులను ప్రగతిలోకి తేవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశం**

**-ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

మేడారం, (ప్రభాతవార్త) :

మహాజాతర సమీపిస్తున్నందున కొండాయి గోవిందరాజు ఆలయం సమీపంలోని చేపట్టిన ప్రగతి పనులు అభివృద్ధిలోకి తేవాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కొండాయిని సందర్శించి సమస్యలను పూజార్ల నుండి అడిగి తెలుసుకున్నారు. గోవిందరాజు పూజారులు కాక వెంకటేశ్వర్లు, గోవర్ధన్ పలు సమస్యలను కలెక్టర్ వద్దకు తెచ్చారు. ఇక్కడ ఆరు పనులు ఇచ్చారని, ఆ పనులన్ని ముమ్మ రంగా చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా కొండాయి నుండి గోవింద రాజుదేవుడికి మేడా రానికి తెచ్చే క్రమంలో జంపన్నవాగు దాటాల్సి వస్తుంద



న్నారు. తాత్కాలికంగా మట్టి రోడ్డును వేసినట్లు అయితే పూజారులకు, భక్తులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కొండా యిలో బీఎస్ఎన్ఎల్ టవర్ తాత్కాలికంగా ఏర్పాటు చేశారని, సిగ్నల్ అందు బాటులోకి వచ్చినట్లు అయితే వేలాదిమంది భక్తులకు, పూజార్లకు మొబైల్ ఫోన్‌లు వినియో



గించుకునే విధంగా సమాచారం తెలిసే విధంగా ఉంటుంద న్నారు. దొడ్ల మల్యాల కొండాయి అడవిలో ఉన్నందున ఫోన్ సౌకర్యం కష్టంగా ఉందన్నారు. స్పందించిన కలెక్టర్ రెండు రోజుల్లో మొబైల్ సౌకర్యం కలిగే విధంగా బీఎస్ఎన్ఎల్ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. కొండాయిలో చేపట్టిన పనులన్ని నాలుగు రోజుల్లో పరిష్కరింపబడతాయని అన్నారు. కలెక్టర్ వెంట ఐటిడిఏ పీవో అంకిత్, ఏపీవో వసంతరావు, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

# అధికారులు సమన్వయంతో ఇంటర్ ప్రాక్టికల్స్ పూర్తిచేయాలి

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఫిబ్రవరిలో జరుగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖ అధికారులతో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వాహణకు సమన్వయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు 86 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఆయా శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పరీక్షల ఏర్పాట్లకు సంబ ంధించిన వివరాలను జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాశాఖ అధికారి ఎ.గోపాల్, కలెక్టర్‌కు వివరించారు. ఫిబ్రవరి 1 నుంచి 15వ తేది వరకు ఇంటర్మీ డియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఒక రోజు రెండు విడుతలుగా ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని డీఐఈవో గోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌వో వోవై.గణేష్, సీఏ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, ఆర్టీసి డిపో మేనేజర్ ధరమ్‌సింగ్, పోస్టల్ శాఖ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, ఎస్పీడీసీఎల్ ఎడీ ఈపి అశోక్, డివిజనల్ పంచాయతీ అధికారి బి.సుదర్శన్‌పాల్గొన్నారు.



## ఘనంగా భారతీయం ఉత్సవాలు

వరంగల్ కార్పొరేషన్, (ప్రభాతవార్త) :

వరంగల్ లాల్‌బహుదూర్ కళాశాలలో సోమవారం భారతీయం 2024 ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బాలికల ఫాన్సీడ్రెస్ పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు వివిధ సాంప్రదాయ వస్త్రాలను ధరించి అలరించారు. కళాశాల కల్చరల్ కమిటీ కన్వీనర్ సుధాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు అధ్యర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా కుంట రాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కమిటీ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఈవీఎం ఓటింగ్ యంత్రాలపై అవగాహన సదస్సు

మొదటి పేజి తరువాయి



రాబోయే రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోమవారం ఈవీఎం ఓటింగ్ యంత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌లు డేవిడ్, లెనిన్‌వత్సవ్‌టోప్పోలతో కలసి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఐడిఓసి ల్యాబి హాలులో అవ గాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా అఖిలపక్ష పార్టీల ప్రతినిధులు, సిబ్బంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ఓటువేసి పరిశీ లించు కున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఎన్నికలు సమిపించిన పటిష్టంగా నిర్వహించడానికి సిద్దంగా ఉన్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి వెంకటరమణ, ఎన్నికల విభాగం తహశీల్దారు మాధవి, పవన్‌కుమార్ సిబ్బందిపాల్గొన్నారు

## సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిని సస్పెండ్ చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌కు విన్నవించిన జిల్లా జర్నలిస్టులు**

మహబూబాబాద్,జనవరి29,(ప్రభాతవార్త)



జిల్లాలో అవకతవకలకు పాల్పడుతున్న సమాచార పౌరసంబందాల శాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయంలో అవకతవకలకు పాల్పడ్డాడని పూర్తి విచారణ చేపట్టి సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు కల్పించిన ఇళ్లస్థలాల్లో కూడా అవకతవకలు జరిగాయని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బాల్నె సుమన్, జంగిలి మధు, సహదేవ్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి వస్తే సహించేది లేదు

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, జనవరి 29, (ప్రభాతవార్త)



నియోజకవర్గ ప్రజలకు వేసవిలో త్రాగునీటి ఎద్దడి వస్తే సహించేది లేదని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ ఎస్ఈ, డీఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని ప్రజలకు మిషన్ భగీరథ నీటిని పూర్తి స్థాయిలో అందించుటకు అవాంతరాలు రాకుండా మిగులు పనులన్నీ పూర్తి చేసి వేసవిలోగా త్రాగునీటి సరఫరా నిరంతరాయంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ ఏఈలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.